

అమరావతికి పవన్..

కలెక్టరేట్(కాకినాడ), మార్చి 15 (ఆంధ్ర జ్యోతి) : జనసేన 12వ ఆవిర్భావ సభకు విచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శనివారం కాకినాడ నుంచి ప్రత్యేక హెలీకాప్టర్‌లో బయలుదేరి అమరావతికి వెళ్లారు. ఉదయం 9.25 గంటలకు కాకినాడలో తాను బసచేసిన జీఆర్‌టీ గ్రాండ్ హోటల్ నుంచి బయటకు వచ్చి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి జిల్లా పోలీస్ గ్రౌండ్‌కు చేరుకున్నారు.అక్కడ వేచి ఉన్న కలెక్టర్ షాన్‌మోహన్, జిల్లా ఎస్పీ బిందుమాధవ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు స్వాగతం పలికారు. 9.45 గంటలకు హెలీకాప్టర్ అమరావతికి బయలుదేరింది. లక్షలాది మంది జనసేన కార్యకర్తలు, అభిమానుల రాకతో పార్టీ ఆవిర్భావ జయకేతనం సభ సూపర్ సక్సెస్ అవ్వడంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంతోషంగా ఉన్నారు.


డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు వీడ్కోలు పలుకుతున్న కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్



చెస్.. ఆడేద్దాం!

ఎప్పుడూ సమీక్షలు.. సమావేశాలు.. నిమిషం ఖాళీ ఉండదు.. క్షణం తీరిక ఉండదు.. ఎందుకంటే వీళ్లు ముగ్గురూ ప్రధాన అధికారులే.. మనకూ ఆటవిడుపు ఉండాలను కున్నారో ఏమో శనివారం కలెక్టర్ ప్రశాంతి.. ఎస్పీ నరసింహకిశోర్.. కమిషనర్ కేతన్‌గార్గ్ ఇలా క్యారమ్స్ ఆడేశారు..వహ్వా అనిపించుకున్నారు.

- ఫొటోగ్రాఫర్, రాజమహేంద్రవరం



ఇక్కడా.. విదేశీ బ్రాండ్లు

కాకినాడ, రాజమహేంద్రవరంలో రెండు స్టోర్లు

- త్వరలో వాక్ ఇన్ మద్యం స్టోర్లు
- ఒక్కో దుకాణానికి రూ.కోటి ఫీజు
- ఏటా 10 శాతం లైసెన్స్ ఫీజు పెంపు
- దక్కించుకున్న ఇద్దరు వ్యాపారులు
- ఐదేళ్ల కాలపరిమితితో మంజూరు
- ఫారిన్ బ్రాండ్ల విక్రయానికి ఓకే
- గత వైసీపీలో పదికిపైగా షాపులు

(కాకినాడ- ఆంధ్రజ్యోతి)

మందుబాబులకు ఇష్టమైన బ్రాండ్లు దొరికితే తెగ తాగేస్తారు.. అదే ఫారెన్ బ్రాండ్లు అంటే మరీ మోజు.. కానీ మన దగ్గర ఫారెన్ బ్రాండ్లు దొరకడం అసాధ్యం.. ఇప్పుడు ఫారెన్ బ్రాండ్లన్నీ ఉమ్మడితూర్పుగోదావరి జిల్లాలోనే దొరకనున్నాయి. మెట్రోపాలిటిన్ సిటీల్లో అందుబాటులో ఉండే బ్రాండ్‌లు సైతం లోకల్‌గానే దొరికేస్తాయండోయ్.. అవునండి బాబూ నిజమే. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ, రాజమహేంద్రవరం నగరాల్లో రెండుచోట్ల రెండు వాక్ ఇన్ మద్యం స్టోర్లకు అనుమతిచ్చింది. వీటికి టెండర్లు పిలవగా ఇద్దరు వ్యాపారులు ఈ రెండు స్టోర్లను దక్కించుకున్నారు.. ఒక్కో స్టోర్‌కు ఏడాదికి లైసెన్స్ ఫీజు ఎంతో తెలుసా.. అక్షరాలా రూ.కోటి.. ఐదేళ్లపాటు లైసెన్స్ లభిస్తుండడంతో వీటిని ఎగరేసుకుపోయారు.. స్టోర్ దక్కించుకున్న వ్యాపారులు ఏటా లైసెన్స్ ఫీజుపై 10 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.. వీటికున్న డిమాండ్‌తో స్టోర్లను సదరు వ్యాపారులు ఎగరేసుకుపోయారు. కాకినాడ మెయిన్‌రోడ్డులో రాబోతున్న ఈ స్టోర్‌ను విజయవాడకు చెందిన ఓ వ్యాపారి.. రాజమహేంద్రవరంలోని ఏవీ అప్పారావు రోడ్డులో రాబోతున్న స్టోర్‌ను స్థానిక వ్యాపారి పోటీలో దక్కించుకున్నారు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ లైసెన్సు జారీ చేసింది. 45 రోజుల్లో ఇవి తెరుచుకోనున్నాయి. సాధారణ ప్రైవేటు మద్యం దుకాణంలో దొరికే అన్ని రకాల బ్రాండ్లతోపాటు విదేశీ సరుకు వీటిలో లభ్యం కావడం ప్రత్యేకత. వివిధ దేశాలకు చెందిన ప్రముఖ వైన్, విస్కీ బ్రాండ్లతోపాటు షాంపైన్ కూడా వీటిలో విక్రయించనున్నారు. చెప్పాలంటే ఫారెన్ బ్రాండ్లన్నీ దాదాపు వీటిలో దొరకనున్నాయి. ఏ విదేశీ బ్రాండ్ కావాలో సదరు వ్యాపారి లిక్కర్ డిపోకు ఆర్డరు ఇస్తే ఆ మందును స్టోర్‌లకు సరఫరా చేయనున్నారు. సాధారణ సూపర్ మార్కెట్ తరహాలో మద్యం ప్రియులు ఈ స్టోర్‌కు వెళ్లి సరుకులు కొనుగోలు చేసుకున్నట్టే వీటిని కొనుగోలు చేయవచ్చు. ఇదిలా ఉంటే గత వైసీపీ ప్రభుత్వంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పది వరకు వాక్ ఇన్ స్టోర్లను ఎక్సైజ్‌శాఖ నగరాలు, పట్టణాల్లో తెరిచింది. వీటిలో అప్పటి సర్కారు ఆదేశాలతో నాసిరకం మద్యం బ్రాండ్లను రెట్టింపు ధరకు విక్రయించి కొందరు ప్రభుత్వ పెద్దలు కోట్లలో సంపాదించారు. కానీ ఈ వాక్ ఇన్ స్టోర్లలో అన్ని ప్రముఖ కంపెనీలకు చెందిన విదేశీ బ్రాండ్లను విక్రయించనున్నారు. ఈ తరహా దుకాణాలకు రెండింటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.



గాలి.. పోతోంది!



కూటమి వైపు వైసీపీ నేతల చూపు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఫ్యాన్ 'గాలి' పోతోంది.. ఎటువైపు వీలుంటే అటువైపు పోతోంది.. అధికారం ఉన్నప్పుడు విర్రవీగిపోయిన వైసీపీ గణం.. అధికారం పోవడంతో నెమ్మదిగా సర్దుకుంటోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతోపాటు కొవ్వూరు డివిజన్‌లోనూ కూటమి పార్టీలు క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన టీచర్స్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం వైసీపీ ఊసే వినిపించలేదు. దీంతో ఆ పార్టీ నేతలతోపాటు, కార్యకర్తలు రోజురోజుకు దిగజారుతున్న పార్టీ పరిస్థితి చూసి మెల్లగా జారుకుంటున్నారు. గాలివీయని పార్టీలో ఇక ఎందుకు ఉక్కబోత తప్ప అని కూటమి వైపు అడుగులు వేస్తున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థలైన పంచాయతీలు, మునిసిపాలిటీలు, జడ్పీలో ఉన్న వైసీపీ ప్రతినిధులు నెమ్మదిగా జారుకుంటున్నారు. వివిధ కారణాలతో ఆదిలోనే కొవ్వూరుకు చెందిన రాజీవ్‌కృష్ణ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మరికొందరు అదే బాటలో ఉన్నారు. వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ముందుగానే తప్పుకోవడం మంచిదనే నిర్ణయానికి వస్తున్నారు. కాకినాడ జిల్లాలోని తుని మునిసిపాలిటీయే అందుకు ఉదాహరణ. టీడీపీకి అక్కడ ఒక్క సీటు లేకపోయినా వైసీపీ కౌన్సిలర్లంతా టీడీపీలో చేరిపోయారు. దీంతో తుని మునిసిపాలిటీ టీడీపీ ఖాతాలో పడింది. అభివృద్ధి కార్యక్రమాలతోపాటు తమ రాజకీయ భవిష్యత్తు కోసం వారంతా ఇటు పయనించారని ఎవరికైనా అర్థమవుతుంది. అదే పరిస్థితి నిడదవోలులోనూ పునరావృత్తం కానున్నట్టు సమాచారం. ఇప్పటికే అక్కడ చైర్మన్ జనసేనతో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారు. పదిమంది కౌన్సిలర్లతో వెళ్లి మంత్రి దుర్గేష్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. వచ్చే కౌన్సిల్ సమావేశంలో నిడదవోలు జనసేన వశమయ్యే అవకాశాలున్నట్టు సమాచారం. ఇక కొవ్వూరులోనూ ఇలాగే ఉంది. చైర్మన్ ఇప్పటికే గౌరవం లభించడంలేదని పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. కేవలం మునిసిపల్ కార్యక్రమాలకే హాజరవుతున్నారు. కొవ్వూరులో ఇదే పరిస్థితి నెలకొన్నట్టు తాజా సమాచారం. కొవ్వూరులో ఇప్పటికే ఏడుగురు టీడీపీ కౌన్సిలర్లు ఉండగా మరో 8 మంది వెళితే కొవ్వూరు టీడీపీ వశమవుతోంది. దీంతో పలువురు 'ఫ్యాన్' కౌన్సిలర్లు టీడీపీ వైపు చూస్తున్నట్టు తెలిసింది.

- ఫ్యాన్స్.. పక్కచూపులు
- ఖాళీ అవుతున్న వైసీపీ
- ఇప్పటికే తుని టీడీపీ కైవశం
- జనసేనలో నిడదవోలు చైర్మన్
- సైలెంట్‌గా కొవ్వూరు చైర్‌పర్సన్
- మిగిలిన పురాలదీ అదే పరిస్థితి
- జడ్పీటీసీలు..సర్పంచ్‌ల క్యూ
- జూన్‌లో కార్పొరేషన్ ఎన్నికలు
- స్థానిక పట్టునకు ప్రయత్నాలు

కూటమికి కలిసొచ్చే కాలం..

వచ్చే ఏడాది వరకూ స్థానిక సంస్థల ఎన్నికలకు గడువు ఉంది. కానీ నాలుగేళ్లు పూర్తయిన తర్వాత మునిసిపల్ చైర్మన్లు, సర్పంచ్‌లు, జడ్పీ చైర్మన్లపై అవిశ్వాస తీర్మానాలు పెట్టే అవ కాశం ఉండడం కూడా కూటమికి కలిసొచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే సర్పంచ్ పాలకవర్గాలకు నాలుగేళ్లు నిండాయి. మార్చి నెలతో మునిసిపల్ పాలకవర్గాలకు నాలుగేళ్లు నిండిపోతాయి. సెప్టెంబరులో జడ్పీలకు నాలుగేళ్లు నిండిపోతాయి. అధికారంలో ఉన్న పార్టీలకు స్థానికంగా బలం ఉంటుంది కాబట్టి స్థానిక ప్రజాప్రతినిధులంతా అటువైపే మొగ్గు చూపడం సహజం. దీంతో వైసీపీలో భారీగా వలసలు తథ్యం.

నాడు స్థానికంలో అప్రజాస్వామికం..

2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అప్రజాస్వామికంగా, దౌర్జన్యకరంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. అప్పట్లో ప్రతిపక్ష పార్టీలను నామినేషన్లు వేయనివ్వని పరిస్థితి. దీంతో అన్ని మునిసిపాలిటీల్లోనూ వైసీపీనే విజయం సాధించింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మొత్తం 12 మునిసిపాలిటీల్లో అప్పట్లో వైసీపీకి 319 మంది కౌన్సిలర్లు, టీడీపీకి 50, జనసేనకు 18, బీజేపీకి 8, కాంగ్రెస్ తరపున ఒక కౌన్సిలర్ ఎన్నికయ్యారు. ఇప్పటికే చాలామంది పార్టీ మారిన సంగతి తెలిసిందే. రాజమహేంద్రవరం, కాకినాడ కార్పొరేషన్లకు వైసీపీ ఎన్నికలు నిర్వహించడానికి భయపడిన సంగతి తెలిసిందే. ఎందుకంటే అప్పటికే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. మరో వైపు రెండు కార్పొరేషన్లు టీడీపీ కంచుకోటలు కావడంతో ఎన్నికల దిశగా ఆలోచించడమే మానుకుంది. ఐదేళ్లు ఎన్నికలు నిర్వహించలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు ప్రభుత్వం కార్పొరేషన్లకు జూన్‌లో ఎన్నికలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. వాటితోపాటు మొత్తం మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అనేది ఇంకా స్పష్టత కావలసి ఉంది. 2021 ఫిబ్రవరి 9 నుంచి 21వ తేదీ వరకూ పంచాయతీ ఎన్నికలు 4 దశల్లో జరిగాయి. ఆ ఎన్నికల్లో వైసీపీకి 805 సర్పంచ్ పదవులు రాగా, టీడీపీ, మిత్రపక్షాలకు 143 లభించాయి. అందులో ఇప్పటికే చాలామంది కూటమిలో చేరిన సంగతి తెలిసిందే. జడ్పీ ఎన్నికలు వాస్తవానికి 2020లో మార్చిలో జరగాలి. కరోనా వల్ల వాయిదా పడ్డాయి. 2021 ఏప్రిల్ 8వ తేదీన ఎన్నికలు నిర్వహించగా 2021 సెప్టెంబరు 19న ఫలితాలు ప్రకటించారు. వచ్చే సెప్టెంబరుకు నాలుగేళ్లు పూర్తవుతుంది. ఇప్పటికే చాలామంది జడ్పీటీసీలు కూటమిలో చేరగా కొందరు జడ్పీటీసీలు సైలెంట్ అయ్యారు. కొద్దిరోజుల్లో స్థానికంగా ఇంకా మార్పులు రానున్నాయి.

అధికారుల పనితీరుపై ఐవీఆర్‌ఎస్ సర్వే

జిల్లా ప్రత్యేకాధికారి ప్రవీణ్‌కుమార్

రాజమహేంద్రవరం,మార్చి15(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు అమలులో అధికారుల పనితీరు ఎలా ఉందనే దానిపై కూడా ఐవీఆర్‌ఎస్ సర్వే జరుగుతుందని..సరైన వ్యక్తి అనే విధానంలో అధికారుల పనితీరు సమీక్షిస్తామని జిల్లా ప్రత్యేకాధికారి, రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ కమిషనర్ ఇండస్ట్రీస్ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి,ఎస్పీ నరసింహకిశోర్, కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి అధికారులతో సమీక్షించారు. రాష్ట్రస్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలపై జిల్లా స్థాయిలోఅమలుతీరు సమీక్షిస్తామన్నారు.

కుమారదేవం ఎత్తిపోతల పథకం సమస్యలపై ఎంపీకి విన్నపం

కొవ్వూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : కొవ్వూరు మండలం కుమారదేవం ఎత్తిపోతల పథకం సమస్యలు పరిష్కరించాలని పలువురు రైతులు రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరికి విన్నవించారు. ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు గొరిజాల సురేష్ ఆధ్వర్యంలో రైతులు ఎంపీకి వినతిపత్రం అందజేశారు. ఎత్తిపోతల పథకం కాలువలు పూడికలు తీయకపోవడంతో శివారు భూములకు నీరందించలేక పోతున్నామన్నారు. దీనిపై స్పందించిన ఆమె శనివారం ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు.సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ఆమె వెంట ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణారావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర,వట్టికూటి వెంకటేశ్వరరావు,సుంకర సత్తిబాబు తదితరులు ఉన్నారు.

ఇన్‌చార్జి డీఎస్‌వోగా భాస్కర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

రాజమహేంద్రవరం రూరల్ , మార్చి 15(ఆంధ్రజ్యోతి): జిల్లా ఇన్‌చార్జి పౌర సరఫరాల అధికారిగా కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.భాస్కర్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జి డీఎస్‌వో గా వ్యవహరిస్తున్న ఏఎస్‌వో ఎం.నాగాంజనేయులు స్థానంలో భాస్కర్‌రెడ్డిని ఇన్‌చార్జిగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు విడుదల చేశారు. భాస్కర్‌రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు.

సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడొద్దు

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ర్యాలీలో మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ ముందుకురావాలని రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరంలో శనివారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వై జంక్షన్ నుంచి పుష్కరాల రేవు వరకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ చేశారు. ర్యాలీని కలెక్టర్ పి.ప్రశాంతి ప్రారంభించారు. పుష్కరాల రేవు వద్ద ఏర్పాటు చేసిన సభ వద్ద స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. మంత్రి దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి , జిల్లా ఎస్పీ నరసింహకిశోర్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ, కమిషనర్ కేతన్ గార్గ్‌లు పోస్టర్‌పై సంతకాలు చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. జిల్లా ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ కాలుష్య కారకాలను దూరం పెట్టాలన్నారు. ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఆరోగ్యం కంటే డబ్బు విలువైనది కాదన్నారు. కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నియంత్రించే క్రమంలో అవగాహన కల్పించామన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ ఉత్పత్తుల స్టాల్స్‌ను అధికారులు ,ప్రజాప్రతినిదులు సందర్శించారు. కార్యక్రమంలో నగరపాలక సం స్థ అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రశాంతి.. పోస్టర్‌పై మంత్రి దుర్గేష్ సంతకం



మంత్రి దుర్గేష్ జనవాణి

నిడదవోలు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : ప్రజాప్రతినిధిగా తానున్నది ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసమేనని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.నిడదవోలు మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక జనవాణి నిర్వహించారు. ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించి అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్నారు.


వాహన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీ ప్రైవేటుకు అప్పగించడంపై ఆందోళన చేస్తున్న వాహన యజమానులు

వాహన ఫిట్‌నెస్‌పై అయోమయం

కొవ్వూరులో డ్రైవర్ల ఆందోళన

కొవ్వూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : రవాణా శాఖలో ఏం జరుగుతుందో తెలియక వాహనదారులు గందరగోళానికి గురవుతున్నారు. కొవ్వూరు ఎంవీఐ కార్యాలయానికి శనివారం వాహనాలు ఫిట్‌నెస్ చేయించుకోవడానికి సుమారు 30 నుంచి 40 మంది వాహనదారులు వివిధ ప్రాంతాలనుంచి వచ్చారు.ఈ మేరకు గత రెండు రోజులుగా వాహన ఫిట్‌నెస్‌కు సంబంధించి ఆన్‌లైన్‌లో చలానా చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారు.కాకినాడ, సామర్లకోట, పెద్దాపురం, దేవరపల్లి, యర్నగూడెం, నల్లజర్ల, మలకపల్లి, నిడదవోలు, చాగల్లు, తాళ్లపూడి మండలాల నుంచి శనివారం ఉదయం స్లాట్ బుక్ చేసుకున్న వాహనదారులు ఫిట్‌నెస్ చేయించుకోవడానికి కొవ్వూరు ఎంవీఐ కార్యాలయానికి వచ్చారు.అయితే ఫిట్‌నెస్ చేయడానికి ఆన్‌లైన్ ఆప్షన్ తొలగించారని.. రాజానగరంలో ఇటీవల ఏర్పాటు చేసిన ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్‌కు వెళ్లాలని కొవ్వూరు ఎంవీఐ కె.వి.శివప్రసాద్ తెలిపారు. దీంతో వాహనదారులు ఫిట్‌నెస్ చేయనప్పుడు ఆన్‌లైన్‌లో చలానా ఎందుకు కట్టించుకున్నారని నిలదీశారు.దీంతో వాహనదారులంతా రాజమహేంద్రవరం డీటీసీ కార్యాలయానికి వెళ్లగా దీనిపై మాకు ఎటువంటి సమాచారం లేదని ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌ను సంప్రదించాలని కార్యాలయ వర్గాలు తెలిపాయి.ఈ మేరకు వాహనదారులంతా కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావునుకలిసి తమ ఆవేదన తెలిపారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్,డీటీసీలకు ఫోన్ చేసి వాహనదారులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఎంవీఐ కార్యాలయాలు ఉండగా రాజానగరంలో ఏర్పాటు చేసిన ఏటీసీ సెంటర్‌లో మాత్రమే ఫిట్‌నెస్‌లు చేస్తామనడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి స్థానికంగా ఉన్న రవాణా కార్యాలయాల్లో సౌకర్యాలు కల్పించాలని కోరారు.

రాజానగరంలోనే వాహనాల ఫిట్‌నెస్ : డీటీవో

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 15 : జిల్లాలోని వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీ కోసం ఇక నుంచి రాజానగరంలోని కంట్రోల్ ఆల్ట్‌ఫిక్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత ఏజెన్సీని సంప్రదించాలని జిల్లా రవాణా అధికారి ఆర్.సురేష్ తెలిపారు. అన్ని రకాల రవాణా మోటారు వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లకు అధీకృత ఏజెన్సీని సంప్రదించాలని సూచించారు. ఇప్పటి వరకూ రాష్ట్ర, జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను సంబంధిత అధీకృత ఏజెన్సీ నిర్వాహకులు తనిఖీలు చేసి నిర్వహించి ధ్రువపత్రాలు జారీ చేస్తారన్నారు.

డబుల్ వస్తుందని ఆశపడితే.. రూ.22.44 లక్షలు మాయం

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి):ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెట్టి ఒక ప్రభుత్వ పాఠశాల టీచర్ రూ.22.44 లక్షలు పోగొట్టుకున్నాడు.కాతేరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఎం.వెంకట శ్రీనివాస్ గతంలో తన మొబైల్‌కు ఆన్‌లైన్‌లో వచ్చిన లింక్‌పై క్లిక్ చేశాడు.అతను తొలుత రూ.100 పెట్టుబడి పెడితే రూ.200 వచ్చింది.రూ.500 పెడితే రూ.1000 వచ్చింది. నమ్మకం కుదిరి ఏకంగా రూ.22.44 లక్షలు పెట్టుబడి పెట్టాడు. అటుపై ఈ లింక్ క్లోజ్ అయ్యింది.. దీంతో బాధితుడు మోసపోయానని గ్రహించి శనివారం త్రీటౌన్ పోలీసులను ఆశ్రయించాడు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 15(ఆంధ్రజ్యోతి):ఒంటరితనం భరించలేక ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాజమహేంద్రవరం ఆల్కట్ గార్డెన్స్‌కు చెందిన డి.శ్రీనివాస్(45) భార్య ఏడాది కిందట మరణించింది.నాటి నుంచి ఒంటరిగా ఉంటున్నాడు.మృతుడికి ముగ్గురు సోదరులు ఉండగా ఆస్తి తగాదాలు ఉన్నాయి. భార్య లేకపోవడం.. కుమారుడు అత్తవారింటివద్ద ఉండడంతో ఒంటరిగా ఉంటున్న శ్రీనివాస్ శనివారం ఉదయం తన ఇంట్లోనే పెట్రోల్ పోసుకుని నిప్పుపెట్టుకున్నాడు. తీవ్రంగాగా కాలిన గాయాలతో ఉన్న శ్రీనివాస్ ను బంధువులు ప్రభుత్వాసుపత్రికి తరలించగా మరణించాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మీరూ అవుతారా.. సైంటిస్ట్!

- జిజ్ఞాసను, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు 'ఇస్రో' యంగ్ సైంటిస్ట్ కార్యక్రమం
- 9వ తరగతి విద్యార్థులకు చక్కటి అవకాశం
- రిజిస్ట్రేషన్‌కు ఈనెల 23వ తేదీ వరకు గడువు
- అంతరిక్ష పరిశోధనలపై ఏడు కేంద్రాల్లో శిక్షణ



ఇస్రో అంతరిక్ష ప్రయోగాలు (ఫైల్‌ఫొటో).. అంతరిక్ష జిజ్ఞాస పోస్టర్ (కింద)



సైన్స్ పట్ల ఎన్నో ఆలోచనలు.. అందుకే ఇస్రో కార్యక్రమం

హైస్కూల్ స్థాయిలో పిల్లలను పెద్దయ్యాక ఏమవుతావ్ అంటే.. ఎక్కువ మంది పిల్లలు సైంటిస్ట్ అవుతానని చెబుతారు. ఎందుకంటే వారికి అప్పుడే సైన్స్ సంబంధ విషయాలపై బోధన జరుగుతూ ఉంటుంది. దాంతో సహజంగానే వారికి తెలుసుకోవాలన్న ఆసక్తి పెరుగుతుంది. శూన్యంగా కనిపిస్తున్న అంతరిక్షంలో ఎన్నో వింతలు ఉన్నాయి. అసలు అంతరిక్షంలో ఏం జరుగుతుంది.. అంతరిక్షంలోకి పంపించిన రాకెట్లు, శాటిలైట్ల ద్వారా శాస్త్రవేత్తలు ఏమి తెలుసుకుంటున్నారు అన్న ఆసక్తి విద్యార్థుల మెదడును తొలుస్తూ ఉంటుంది. అందులోనూ అంతరిక్షంపై ఆసక్తి ఉన్నవారికి మరీ ఎక్కువ. అటువంటి విద్యార్థుల కోసం 'యువికా' ఆధ్వర్యంలో అంతరిక్ష విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకునేందుకు అవకాశం కల్పించింది. అంతరిక్ష పరిశోధనలపై ప్రాథమిక పరిజ్ఞానం కల్పించేందుకు యువికా-2025 (యంగ్ సైంటిస్ట్) కార్యక్రమాన్ని భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) రూపొందించింది. 2024-25 సంవత్సరంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనా కేంద్రాల పర్యటనకు అవకాశం కల్పించారు. ఈనెల 23వ తేదీలోగా విద్యార్థులు తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

బాల శాస్త్రవేత్తల కోసం...

పాఠశాల స్థాయిలో సైన్స్‌పై ఆసక్తి కలిగిన విద్యార్థులు ఎందరో ఉన్నారు. వారు తమ సృజనాత్మకతకు పదునుపెడుతూ నూతన ఆవిష్కరణలు చేపడుతున్నారు. రూపొందించిన పలు ప్రాజెక్టులతో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ ప్రశంసలు అందుకుంటున్నారు. అటువంటి ప్రతిభావంతులను భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో యువ విజ్ఞాన కార్యక్రమం (యువికా)ను అంతరిక్ష పరిశోధనా సంస్థల సందర్శనను ఇస్రో చేపట్టింది.

శిక్షణకు ఏడు కేంద్రాలు ఎంపిక..



అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేందుకు ఏడు కేంద్రాలను ఎంపిక చేశారు. తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్, బెంగళూరులోని యూఆర్ రావు శాటిలైట్ సెంటర్, అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్, హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్ట్ స్పేస్ అప్లికేషన్ సెంటర్, ఐఐఆర్ఎస్ డెహ్రాడూన్, శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రాల్లో శిక్షణ ఇస్తారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల్లో తొలి విడతగా ఏప్రిల్ 7న మొదటి జాబితా విడుదల చేస్తారు. యువికాకు ఎంపికైన విద్యార్థులు మే 18న రిపోర్టు చేయాల్సి ఉంటుంది. మే 19 నుంచి 30వ తేదీ వరకు వారికి నిర్దేశించిన కేంద్రాల్లో అంతరిక్ష పరిశోధనలు, ఇతర అంశాలపై శిక్షణ ఇస్తారు.



ప్రతిభావంతులకు ఆన్‌లైన్ క్విజ్

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు యువికాకు అర్హులు. ఈ-మెయిల్ ఐడీతో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు 48గంటల్లో ఇస్రో ఆన్‌లైన్ క్విజ్ నిర్వహిస్తుంది. క్విజ్ పూర్తి అయిన తర్వాత యువికా పోర్టల్‌లో ఓ విద్యార్థి పూర్తి వివరాలు నమోదు చేయాలి. విద్యార్థి సాధించిన ప్రగతికి సంబంధించి ధ్రువీకరణ పత్రాలను జతపరచాలి. క్రీడలు, స్కౌట్ అండ్ గైడ్, ఎన్‌సీసీ, గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్నవారికి ప్రత్యేక మార్కులు కేటాయిస్తారు. ఎంపికైన విద్యార్థులకు భోజన, వసతి రవాణా ఖర్చులను ఇస్రోయే భరిస్తుంది. ఎంపికైన విద్యార్థితోపాటు తల్లిదండ్రుల్లో ఒకరు లేదా గైడ్ టీచర్‌కు కూడా ప్రయాణ ఖర్చులు చెల్లిస్తారు. శిక్షణ అనంతరం శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రానికి తీసుకువెళ్లి అక్కడి విశేషాలను విద్యార్థులకు వివరిస్తారు.



భవిష్యత్తు శాస్త్రవేత్తలకు చక్కని అవకాశం

ఇస్రో ఆధ్వర్యంలో చేపట్టిన యువ విజ్ఞాన కార్యక్రమం విద్యార్థులను భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చక్కని అవకాశం కల్పిస్తోంది. ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకునేలా సైన్స్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. పాఠశాల స్థాయి నుంచే శాస్త్ర ప్రయోగాలతో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రతిభ కన బరిచిన బాలశాస్త్రవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- గిరిజాల వెంకటసత్యసుబ్రహ్మణ్యం, కోనసీమ జిల్లా సైన్స్ అధికారి

- అమలాపురం రూరల్



జ్యోతిప్రజ్వలన చేసి టెక్ ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న జేఎన్టీయూకే వీసీ ప్రసాద్, అతిథులు

టెక్ ఫెస్ట్‌లతో సాంకేతిక విజ్ఞానాన్ని మెరుగుపర్చుకోవాలి

రిలయన్స్ ఇండస్ట్రీస్ ఉపాధ్యక్షుడు వేణుగోపాలరాజు

కాకినాడ జేఎన్టీయూలో జాతీయ స్థాయి సింపోజియం ప్రారంభం

జేఎన్టీయూకే, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): టెక్ ఫెస్ట్‌ల ద్వారా విద్యార్థులు సాంకేతిక విజ్ఞానాన్ని మెరుగుపర్చుకోవాలని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆయిల్, గ్యాస్ విభాగం ఇంజనీరింగ్ సర్వీసెస్ ఉపాధ్యక్షుడు వి.వేణుగోపాలరాజు పేర్కొన్నారు. వర్శిటీలోని యూసీఈకే ఈఈఈ, మెకానికల్, ఈసీఈ, సీఎస్ఈ, పీఈ, సీఈ విభాగాలు జాతీయ స్థాయి సింపోజియం టెక్ ఫెస్ట్‌ను రెండు రోజులు నిర్వహించనున్నాయి. వర్శిటీలోని అలూమ్ని ఆడిటోరియంలో టెక్‌ఫెస్ట్ ప్రారంభోత్సవాన్ని ప్రిన్సిపాల్ మోహన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా వేణుగోపాల రాజు, విశిష్ట అతిథిగా ఉప కులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్, అతిథులుగా రెక్టార్ కేవీ రమణ, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ వి.రవీంద్రనాథ్, ఓఎస్డీ కోటేశ్వర రావు హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. ఐదు విభాగాల సావనీర్లను, సీడీలను వారు ఆవిష్కరించారు. వేణుగోపాలరాజు మాట్లాడుతూ వినూత్న ఆవిష్కరణలు, సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు, స్టార్టప్‌లకు టెక్‌ఫెస్ట్‌లు వేదికగా నిలుస్తాయన్నారు. వైస్ చాన్సలర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో ఇండస్ట్రీ 5.0 విప్లవం నడుస్తోందని, ఇది పారిశ్రామీకరణ అభివృద్ధి చెందుతున్న దశ అని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రాజెక్టులు, పేపర్, పోస్టర్ ప్రజంటేషన్, టెక్నికల్ క్విజ్ పోటీలు నిర్వహించారు. డైరెక్టర్లు, హెచ్‌వోడీలు, వైస్ ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



ఘాట్ రోడ్లలో ప్రమాదాల నివారణకు సంబంధించి రూపొందించిన ప్రాజెక్టును ప్రదర్శిస్తున్న విద్యార్థులు

త్వరలోనే ప్రేక్షకుల ముందుకు

మెగాస్టార్ విశ్వంభర

'ఆంధ్రజ్యోతి'తో చిత్ర దర్శకుడు మల్లిడి వశిష్ట



అనపర్తి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న సోషల్ ఫాంటసీ మూవీ 'విశ్వంభర' త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోందని చిత్ర దర్శకుడు మల్లిడి వశిష్ట వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలం రామవరంలో సోమాలమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు శనివారం వచ్చిన ఆయన మల్లిడి సురేంద్రరెడ్డి నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా కొద్దిసేపు 'ఆంధ్రజ్యోతి'తో ముచ్చటించారు. తన తొలి చిత్రం బింబిసార ప్రేక్షకులను ఆకట్టుకుందని, రెండో చిత్రం మెగాస్టార్ చిరంజీవితో చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సినిమా షూటింగ్ పూర్తి చేసుకుందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోందన్నారు. బింబిసార పార్ట్-2 గురించి ప్రస్తావించగా... ఆ చిత్రాన్ని ఇప్పటికే వేరే నిర్మాతలు వేరే దర్శకుడితో తీస్తున్నట్టు ప్రకటించారని తెలిపారు. ఇండస్ట్రీకి హీరోగా వచ్చి తర్వాత దర్శకుడిగా ఎలా మారారని ప్రశ్నించగా.... తనకు ముందు నుంచీ కథలపై మక్కువ ఎక్కువని, కొత్త తరహా కథలను తెరకెక్కించాలన్న తపనతో దర్శకుడిగా మారినట్టు చెప్పారు. సోమాలమ్మ తీర్థం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నివాసానికి వెళ్లి ఆయనతో కొద్దిసేపు ముచ్చటించారు. అక్కడి నుంచి వశిష్ట స్వగ్రామమైన బిక్కవోలు మండలం తొస్సిపూడి వెళ్లారు.



సోమాలమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న సినీ దర్శకుడు వశిష్ట

మా తాతయ్యది ధవళేశ్వరమే..

- హీరోయిన్ శ్రీలీల
- రాజమండ్రి నాకు సెంటిమెంట్: హీరో నితిన్
- రాబిన్‌హుడ్ చిత్రం యూనిట్ సందడి



హీరో నితిన్, హీరోయిన్ శ్రీలీల, దర్శకుడు వెంకీ

రాజమహేంద్రవరం కల్చరల్ మార్చి15(ఆంధ్రజ్యోతి): తనకు రాజమండ్రి బాగా పరిచయమున్న నగరమని, తన తాతయ్య ధవళేశ్వరంలో ఉండేవారని హీరోయిన్ శ్రీలీల చెప్పారు. వెంకీ కుడుముల దర్శకత్వంలో హీరో నితిన్, హీరోయిన్ శ్రీలీల నటించిన రాబిన్‌హుడ్ చిత్రం ఈ నెల 28న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా ప్రమోషన్ కోసం చిత్రం యూనిట్ రాజమహేంద్రవరం వచ్చింది. శనివారం మంజీరా హోటల్‌లో జరిగిన మీడియా సమావేశంలో శ్రీలీల మాట్లాడుతూ ఈ సినిమాలోని పాత్ర తనకెంతో నచ్చిందని, పేక్షకులను బాగా అలరిస్తుందన్నారు. రాజమండ్రిలో రోజ్‌మిల్క్ తనకు చాలా ఇష్టమని చెప్తూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. హీరో నితిన్ మాట్లాడుతూ ఈ చిత్రంలో ప్రేక్షకులను ఆకట్టుకొనే అన్ని అంశాలూ ఉన్నాయని, అందరికీ భలేగా నచ్చేస్తుందన్నారు. గతంలో వెంకీ కుడుముల దర్శకత్వంలో తాను నటించిన భీష్మ చిత్రం మంచి విజయాన్ని సాధించిందని, ఆ సినిమాలో ఒక సన్నివేశం ఈ రాజమండ్రిలోనే చిత్రీకరించామని, దాంతో సినిమా హిట్టని, అదే సెంటిమెంట్‌తో రాబిన్‌హుడ్ సినిమాలో కూడా ఒక సీన్ ఇక్కడ చిత్రీకరించామని, సినిమా తప్పకుండా సూపర్ హిట్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దర్శకుడు వెంకీ కుడుముల మాట్లాడుతూ ఇప్పటికే రాబిన్‌హుడ్ టీజర్ సాంగ్స్‌కు మంచి స్పందన వస్తోందని, సినిమా తప్పకుండా హిట్ అవుతుందన్నారు.

గోవిందా..గోవిందా..

- వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు
- స్వామి వారి ఒక్కరోజు ఆదాయం రూ.52.39 లక్షలు



స్వామి దర్శనానికి క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు



ఆత్రేయపురం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. స్వామివారికి పండితులు ఐశ్వర్య లక్ష్మీ హోమం, బాలభోగం నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. భారీ లైన్లలో నిలుచుని స్వామివారిని దర్శించుకుని తులభారాలు, కానుకలు సమర్పించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఓ భక్తురాలు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను దేవస్థానానికి అందించడంతో తిరిగి ఆమెకు అందించారు. రాత్రి పశ్చిమ గోదావరి తణుకు శృతిలయ అకాడమీకి చెందిన కళాకారుల కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. వివిధ సేవల ద్వారా స్వామి వారి ఒక్కరోజు ఆదాయం రూ.52.39 లక్షలు లభించినట్టు ఉప కమిషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

డెల్టా కాలువలకు పెరిగిన నీటి విడుదల



ధవళేశ్వరం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ అవసరాల కోసం కాటన్ బ్యారేజ్ నుంచి డెల్టా కాలువలకు నీటి విడుదలను పెంచారు. ఇప్పటి వరకు మూడు డెల్టా కాలువలకు 9850 క్యూసెక్కులు విడుదల చేస్తుండగా శనివారం నుంచి 10,250క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టాకు 3050 క్యూసెక్కులు, మధ్య డెల్టాకు 2050 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 5200 క్యూసెక్కులు చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు. ధవళేశ్వరం వద్ద నీటిమట్టం 10.25 అడుగులుగా నమోదు కాగా పాండ్ లెవెల్ 13.79గా ఉంది.

వైభవంగా నరసన్న శ్రీ పుష్పయాగం



కోరుకొండ నరసింహస్వామి ఆలయ ముఖ మండపంలో శ్రీపుష్పయాగం

కోరుకొండ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి వార్షిక కల్యాణోత్సవాల్లో ఏడో రోజైన శనివారం రాత్రి స్వామికి శయనంద పర్యోత్సవం(శ్రీ పుష్పయాగం) వైభవంగా నిర్వహించారు. ఆగమ బ్రహ్మ పాణింగపల్లి పవన్‌కుమార్ ఆచార్యులు బ్రహ్మత్వంలో స్వామికి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం జరిపి అనంతరం పల్లకీలో ఆశీనులను చేసి ఆలయం చుట్టూ నృత్య, సంగీత వాయిద్య వంటి 12 రకాల ధ్వనులతో 12 ప్రదక్షిణలు నిర్వహించారు. తదుపరి స్వామికి 12రకాల ఆరాధనలు, 12రకాల నివేదనలు సమర్పించి శ్రీపుష్పయాగాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త పరాశర రంగరాజ భట్టర్, అన్నవరం దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు, కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆదాయం రూ.23,25,537

నరసింహస్వామి హుండీలను అన్నవరం దేవస్థానం అధికారులు, సిబ్బంది దేవస్థానం కల్యాణ మండపం వద్ద శనివారం లెక్కించారు. హుండీల ద్వారా రూ.12,41,365 ఆదాయం వచ్చిందని అధికారులు డీటీ చంద్రశేఖర్, వాసు, రాంజీ తెలిపారు. అలాగే స్వామి వారి కల్యాణం ద్వారా రూ.2,10,924, దర్శనాల ద్వారా రూ.2,37,530, లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.4,06,700, లైసెన్సుల ద్వారా రూ.1,88,400, కట్నాలు రూ.40,618.... వెరసి రూ.23,25,537 ఆదాయం వచ్చినట్టు దేవస్థానం అధికారులు చెప్పారు.





కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు



పట్టువస్త్రాలు సమర్పిస్తున్న చంద్రబాబు దంపతులు, బీఆర్ నాయుడు



అమరావతిలో.. శ్రీవారి కల్యాణోత్సవం

రాజధాని అమరావతి వెంకటపాలెంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రప్రథమంగా శనివారం శ్రీవారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడి కల్యాణాన్ని తిలకించిన భక్తజన సందోహం పరవశించింది. విద్యుత్ వెలుగులతో కల్యాణ ప్రాంగణం కాంతులీనగా భక్తుల జయజయధ్వానాల మధ్య కన్నుల పండువగా జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దంపతులు, గవర్నర్ అబ్దుల్ నజీర్ తదితరుల సమక్షంలో టీటీడీ వేద పండితులు స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులను భాగస్వాములను చేస్తూ కైంకర్యాలను నిర్వహించారు.

-తుళ్లూరు, ఆంధ్రజ్యోతి



వెంకటపాలెంలోని వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్‌నజీర్, సీఎం చంద్రబాబు దంపతులు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తదితరులు



శ్రీవారికి పట్టువస్త్రాలు తీసుకెళుతున్న సీఎం చంద్రబాబు దంపతులు



గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు లడ్డూ ప్రసాదం అందజేస్తున్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



చంద్రబాబుకు లడ్డూ ప్రసాదం అందజేస్తున్న బీఆర్ నాయుడు



సీఎం చంద్రబాబుకు వేంకటేశ్వరస్వామి జ్ఞాపికను అందజేస్తున్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు

అధికారుల తీరు మారదా?

- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ సమావేశంలో ప్రజాప్రతినిధుల నిలదీత
- జిల్లా ఉన్నతాధికారుల గైర్హాజరు.. కాకినాడ కలెక్టర్ మాత్రమే హాజరు
- స్వచ్ఛ కార్యక్రమం కారణంగా హాజరుకాలేకపోయారని వివరణ
- సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక అధికారులు ఉక్కిరిబిక్కిరి
- రూ.1014 కోట్లతో జడ్పీ బడ్జెట్ ఆమోదం


కాకినాడలో జరిగిన జడ్పీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీలు, అధికారులు

కాకినాడ/కాకినాడ సిటీ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): అది నాలుగు జిల్లాలకు సంబంధించిన కీల క సమావేశం. అయినా అందులో రెండు జిల్లాల ఉన్నతాధికారులు హాజరుకాని వైనం.. ఇదే తీరు గత మూడు సమావేశాల నుంచి జరుగుతుండ డంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజాపరిషత్ సమావేశంలో ఎక్స్‌అఫీషియో సభ్యులు భగ్గుమన్నారు. ఆయా జిల్లాల అధికారులే లేక పోవడంతో జడ్పీ సమావేశం ఏ హడావుడి లేకుండా సాదాసీదాగా సాగింది. రూ.1014 కోట్లతో జడ్పీ బడ్జెట్‌ను సభ్యులంతా కలిసి ఆమోదించారు. కాకినాడలోని జడ్పీ సమావేశమందిరంలో తూర్పుగోదావరి జిల్లా పరిషత్ బడ్జెట్, సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తప్ప ఆ స్థాయి కేడర్‌గల అధికారులు మిగిలిన జిల్లాల నుంచి హాజరుకాలేదు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలో ఉన్నత స్థాయి అధికారులెవరూ హాజరుకాలేదు. దీంతో సమావేశానికి హాజరైన ఎక్స్‌అఫీషియో సభ్యుల్లో ఒకరైన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తీవ్రంగా మండిపడ్డారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరరావు, ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు, కుడుపూడి సూర్యనారాయణ ప్రజా సమస్యలపై అధికారులను నిలదీశారు. దీనికి కాకి నాడ జిల్లా కలెక్టర్ కలుగజేసుకుని సర్దిచెప్పే ప్ర యత్నం చేశారు. తర్వాత సమావేశానికి అందరూ హాజరయ్యేలా సమన్వయం చేసుకుంటామన్నారు. 'స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివస్' కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లకు బిజీ షెడ్యూల్ ఉండడంతో రాలేకపోయారని వివరణ ఇచ్చారు. ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు చెల్లించలేదని విద్యార్థుల హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందిపెడుతున్నారని, దీనిపై సీరియస్‌గాస్పందించాలని కలెక్టర్‌ను కోరారు.

నీరు దారి మళ్లిస్తే కేసులు : కలెక్టర్ సీరియస్



పంటపొలాలకు నీళ్లు ఇచ్చే విషయమై తాళ్లరేవు జడ్పీటీసీ దొమ్మేటి శామ్యూల్ మాట్లాడారు. దిగువనన పంటలకు సకాలంలో నీరు వదలడంలేదని అధికారుల దృష్టికి తెచ్చారు. దీనిపై కాకినాడ కలెక్టర్ స్పందిస్తూ ఇరిగేషన్ కాలువలకు ఎగువనున్న కొందరు రైతులు, దిగువనున్న పొలాలకు నీళ్ల రానివ్వకుండా అడ్డుకట్టలు వేయడం సరైన విధానం కాదని మండిపడ్డారు. చదువుకున్న వాళ్లయ్యి ఉండి.. కనీసం ఇంకిత జ్ఞానం లేకుండా కొందరు ప్రవర్తిస్తున్నారు. వంతులవారీగా నీళ్ల ఇస్తున్నా కొందరు మోటార్లు పెట్టి లాగేస్తున్నారని, అందులో డాక్టర్లు, ఇంజినీర్లు వంటి వారు కూడా ఉన్నారని, ఆఖరికి ఇంజినీరింగ్ ఏఈని కూడా కాజులూరులో బెదిరించారని, ఈసారి ఎవరైనా అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు పెడతామని కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు.

రెండో పంటకు నీటి విడుదలపై..

ఉమ్మడి జిల్లాలో రెండో పంటకు నీటిని విడుదల చేసే అంశాన్ని సమావేశంలో పలువురు జడ్పీటీసీలు లేవనెత్తగా ఇరిగేషన్ అధికారులు వివరణ ఇచ్చారు. శివారు ప్రాంత పొలాలకు నీటిని సరఫరా చేయాలని రాజోలు జడ్పీటీసీ మట్టా శైలజ కోరారు. రేషన్ బియ్యం నాసిరకం గా ఉంటున్నాయని చెప్పడంతో.. దానిపైనా విచారణ జరపాలని ఎమ్మెల్యే వేగుళ్ల, మరో జడ్పీటీసీ కలెక్టర్‌ను కోరారు. దీనిపై కాకినాడ కలెక్టర్ వివరణ ఇస్తూ కొత్త పంట కావడంతో అన్నం ముద్దగా అవుతుందని, బియ్యంలో పోషకాలు కలిపాకే ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందజేస్తామని బదులిచ్చారు.

జనరిక్ మందులపై అవగాహన కల్పించాలి

జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమాలను జిల్లాల్లో విస్తృతంగా నిర్వహించాలని, ఆరోగ్యంపై వ్యయాన్ని తగ్గించేందుకు ఏర్పాటుచేసిన జనరిక్ మందుల షాపులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ కోరారు. కారుణ్య నియామకాలను వేగవంతం చేయాలని, ఉద్యోగులకు జీపీఎఫ్ స్లిప్పులు జారీ చేయాలని ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు కోరారు. గిరిజన ప్రాంత ప్రజా సమస్యలపై చర్చ, పరిష్కారానికి ఐటీడీఏ జనరల్ బాడీ సమావేశాలకు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఎమ్మెల్సీ అనంతర ఉదయ్ భాస్కర్‌తో పాటు, ఏఎస్ఆర్ జిల్లా పరిధి జడ్పీటీసీలు కోరగా.. ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం స్పందిస్తూ ఏప్రిల్ చివరి లేదా మే తొలివారంలో తదుపరి సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. తమ జిల్లాలకు సంబంధించి సభ్యులు లేవనెత్తిన అంశాలపై చర్యలు చేపడతామని తూర్పుగోదావరి జిల్లా జేసీ ఎస్.చినరాముడు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా డీఆర్‌వో రాజకుమారి సభ్యులకు తెలిపారు. బడ్జెట్ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన సభ్యులు, అధికారులకు జిల్లా పరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో జడ్పీ వైస్ ఛైర్మన్లు బుర్రా అనుబాబు, మేరుగు పద్మలత, జడ్పీ సీఈవో వీవీఎస్ లక్ష్మణరావు, డిప్యూటీ సీఈవో రామ్‌గోపాల్, ఏవో ఎం.బుజ్జిబాబు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో కేటాయింపులు ఇలా...

2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.70 లక్షల మిగులుతో రూ.1014కోట్ల బడ్జెట్‌ను ఉమ్మడి తూ ర్పుగోదావరి జిల్లా ప్రజాపరిషత్ ఆమోదించింది. జడ్పీ ఛైర్మన్ వేణుగోపాలరావు అధ్యక్షతన బడ్జెట్ సమావేశం జరిగింది. సమావేశంలో 2024-25 సంవత్సరానికి సవరించిన బడ్జెట్‌ను, 2025-26 సంవత్సరానికి అంచనా బడ్జెట్‌ను చర్చించి ఆ మోదించారు. 2024-25 సవరణ బడ్జెట్లో ఆదాయం రూ.846.60కోట్లు, వ్యయం రూ.845.95 కోట్లుగా చూపుతూ.. రూ.65 లక్షల మిగులుతో రివైజ్డ్ బడ్జెట్‌ను ఆమోదించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి అన్ని పద్దులు కలిపి మొత్తం ఆదాయం రూ.1013.80కోట్లు కాగా, అన్ని పద్దుల కింద వ్యయం రూ.1013.10కోట్లు కాగా.. రూ.70 లక్షలు మిగులుగా చూపారు. ఆదాయంలో జడ్పీ సాధారణ నిధులు రూ.28కోట్లు, ప్రభుత్వం నుంచి కేటాయించే శాలరీ గ్రాంట్లు రూ.10.48 కోట్లు, నిర్దిష్ట గ్రాంట్లు రూ.46.09 కోట్లు, డ్వామా, గ్రామీణ నీటి సరఫరా, ఇతరశాఖల ద్వారా వచ్చే గ్రాంట్లు రూ.922.39 కోట్లుగా ఉన్నాయి. జడ్పీ సాధారణ నిధుల నుంచి షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి 15శాతం రూ.2.97కోట్లు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమానికి ఆరుశాతం కేటాయింపు రూ.1.19 కోట్లు, మహిళా శిశు సంక్షేమానికి 15శాతం కేటాయింపు రూ.2.97 కోట్లు, అభివృద్ధి పనులకు 23 శాతం నిధులు కేటాయిస్తూ బడ్జెట్‌నుసమావేశం ఆమోదించింది.

నిబంధనలు ఏం చెబుతున్నాయి: ఎమ్మెల్యే వేగుళ్ల



ఉపాధి హామీ పథకం నిధుల వినియోగంలో నిబంధనలు ఏం చెబుతున్నాయని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ప్రశ్నించారు. తక్కువ ఖర్చు చేసిన జిల్లాల నుంచి నిధులను వేరే జిల్లాలకు బదలాయించుకోవచ్చా అని ప్రశ్ని ంచారు. తనకు తెలిసి ఉండగా ఎన్ఆర్ఈజీఎస్‌లో అలాంటి నిబంధనలేవీ లేవని, ఏ జిల్లాకు కేటాయించిన నిధులు ఆ జిల్లాలోనే ఖర్చు చేయాలని, పక్క జిల్లా నుంచి నిధులు తెచ్చే ప్ర యత్నం చేస్తున్నామని ఏ విధంగా చెబుతున్నారని కాకినాడ జిల్లా కలెక్టర్‌ను ఉక్కిరిబిక్కిరి చేశారు. దీంతో కాస్త తడబడిన కలెక్టర్ తనకు దీనిపై పూర్తి అవగాహన లేదని, నిబంధనలు నిశితంగా పరిశీలిస్తానని వివరణ ఇచ్చారు.

హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ ఇబ్బందులు: ఎమ్మెల్సీ ఇళ్ల

విద్యార్థుల హాల్ టికెట్లు వాట్సాప్‌లో డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యం విద్యాశాఖ కల్పించినా ఫీజులు చెల్లించలేదని యాజమాన్యాలు ఏ విధంగా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తాయని ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. దీనిపై కాకినాడ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నర్సింగ్ కళాశాల పరీక్షల హాల్ టికెట్లు మాత్ర మే వాట్సాప్‌లో రాని పరిస్థితి ఉంది.. వాటిపై దృష్టిపెడతామని స్పష్టం చేశారు.



జనసేన ఆవిర్భావ దినోత్సవ సభకు వెళ్లి వస్తూ..

గుండెపోటుతో జనసైనికుడి మృతి

పార్టీ అధినేత పవన్ సంతాపం


పవన్ ఆదేశాలతో దుర్గాప్రసాద్ తల్లి పార్వతికి రూ.2 లక్షలు నగదును అందజేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

అమలాపురం రూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): జనసేన ఆవిర్భావ దినోత్సవ సభకు వెళ్లి తిరిగి వస్తుండగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లి గ్రామానికి చెందిన జనసైనికుడు అడపా దుర్గాప్రసాద్ (42) అలియాస్ చిన్నా గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందాడు. శనివారం సమాచారం తెలుసుకున్న జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మృతుని కుటుంబానికి సంతాపం ప్రకటించారు. కాకినాడ జిల్లా పిఠాపురం మండలం చిత్రాడలో శుక్రవారం జరిగిన జనసేన ఆవిర్భావ దినోత్సవ సభకు ఏర్పాటు చేసిన బస్సులో గ్రామం నుంచి దుర్గాప్రసాద్ వెళ్లాడు. అనంతరం రాత్రి చిత్రాడ నుంచి బస్సులో సహచరులతో కలిసి బయలుదేరారు. బస్సులో గుండెపోటుతో మరణించాడు. తెల్లవారుజామున దుర్గాప్రసాద్ మృతదేహాన్ని స్వగ్రామమైన ఈదరపల్లి గ్రామానికి తీసుకువచ్చారు. సమాచారం తెలుసుకున్న జనసైనికులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్థానిక శ్మశానవాటికలో అంత్యక్రియలు పూర్తిచేశారు. మృతుడికి తల్లి పార్వతితో పాటు సోదరుడున్నారు. తల్లి గత కొంతకాలంగా అనారోగ్యంతో మంచాన ఉంది.

దుర్గాప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలి : పవన్‌కల్యాణ్

జనసేన ఆవిర్భావ దినోత్సవ సభకు వచ్చి తిరిగి వెళ్తుండగా దుర్గాప్రసాద్ హఠాన్మరణం చెందారని తెలిసి చింతిస్తున్నానని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సంతాప సందేశాన్ని విడుదల చేశారు. దుర్గాప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ఆ కుటుంబానికి పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని ప్రకటించారు. జనసేన శాసనమండలి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పి.హరిప్రసాద్ సూచనల మేరకు అమలాపురం నియోజకవర్గ జనసేన నాయకులు సీనియర్ నేత నల్లా శ్రీధర్ ఆధ్వర్యంలో దుర్గాప్రసాద్ ఇంటికి చేరుకున్నారు. ఆ కుటుంబానికి తక్షణ సాయం కింద రూ.50వేలు అందించారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్, నాయకులు దుర్గాప్రసాద్ ఇంటికి చేరుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ రూ2.లక్షలు ఆ కుటుంబానికి ఆర్థికసాయం అందించగా ఆ మొత్తాన్ని వారు అందజేశారు.

పోతవరంలో పవర్ లిఫ్టింగ్ పోటీలు

పది కేటగిరీల్లో 30 మంది విజేతలు, చాంపియన్ ఆఫ్ చాంపియన్

పాల్గొన్న అల్లూరి, తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాల క్రీడాకారులు





పోతవరంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు


విజేతలకు బహుమతి, ప్రశంసాపత్రం అందిస్తున్న దృశ్యం

పి.గన్నవరం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్ ఫిట్నెస్ జోన్ ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకుని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పోతవరంలో యునైటెట్ ఈస్ట్ అండ్ వెస్ట్ గోదావరి జిల్లాల పవర్ లిఫ్టింగ్ అండ్ బెంజ్ ప్రెస్-2025 పోటీలు జరిగాయి. కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అండ్ ఎస్ఎస్ ఫిట్నెస్ జోన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన పోటీలను శనివారం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నిత్యం వ్యాయమం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యవంతంగా జీవించవచ్చన్నారు. పోటీలకు ఆధ్వర్యం వహించిన ఎస్ఎస్ ఫిట్నెస్ జోన్ నిర్వాహకులు కత్తుల శ్రీనివాస్‌ను అభినందించారు. ఈవెంట్ ఆర్గనైజర్ కత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాల నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొనున్నట్టు వివరించారు. 3 విభాగాల్లో (మహిళలు, మాస్టర్స్, బాయ్స్) మొత్తం 10 కేటగిరిలకు సంబంధించి మెన్ 53, 59, 66, 74, 83, 93 కిలోల మాస్టర్స్, బాయ్స్ విభాగాలు పాల్గొనగా, 63 కిలోల లోపు, ఆపైన కిలోల విభాగాల్లో మహిళలు పాల్గొన్నారు. మొత్తం 3 కేటగిరిలకు సంబంధించి మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలకుగాను 30మందికి విజేతలతో పాటు చాంపియన్ ఆఫ్ చాంపీయన్ విన్నర్‌కు ట్రోఫి, నగదు పురస్కారాలు, మెరిట్ సర్టిఫికెట్, మెడల్, నేషనల్ షీల్డ్‌లను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, కోనసీమ జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు యనుమల వెంకట పద్మరాజు, కార్యదర్శి వంటెద్దు వెంకన్ననాయుడు, సంసాని పెద్దిరాజు, తోలేటి సత్తిబాబు, సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, ద్రైవాల రాంబాబు, యన్నాబత్తుల ఆనంద్, చికిలే తరుణ్, తోలేటి వంశీకృష్ణ, బొరుసు రాజబాబు, నందుల సన్నీ, తోలేటి రాజా, జిమ్ సభ్యులు పాల్గొన్నారు.

పుష్కరాలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించాలి

రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి


తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో చర్చిస్తున్న ఎంపీ

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): రానున్న గోదావరి పుష్కరాలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని తక్కువ నీటి వినియోగం-దుర్గంధంలేని టాయిలెట్స్ ఏర్పాటుపై రోసారి ప్రొఫెషనల్ టీంతో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఎంపీ పురందేశ్వరి, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ నరసింహకిషోర్, కమిషనర్ కేతన్ గార్గ్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేసర్స్ రోసారి ప్రొఫెషనల్‌తో వాటర్ లెస్ ఒడోర్‌లెస్ ప్రాజెక్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హేమంత్, సత్యనారాయణ వివరించారు. పురందేశ్వరి మాట్లాడుతూ ప్రధాని మోదీ స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆవాస్ కార్యక్రమం కింద విజన్-2047 దిశగా అడుగులు వేస్తు న్నట్టు చెప్పారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా టాయిలెట్స్ ఏర్పాటు చేసే క్రమంలో ప్రకృతి వనరులను సంరక్షించే దిశగా తక్కువ నీటి వినియోగం వాసనలేని టాయిలెట్స్ ఏర్పాటు చేసే ప్రాజెక్ట్ ఆలోచన రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. ఇందుకోసం కంపెనీ ప్రతినిధులతో ప్రాజెక్ట్‌పై సమగ్రంగా చర్చించినట్టు తెలిపారు. ప్రకృతి వనరుల సంరక్షణ వాసనలేని నీరులేని మూత్ర విసర్జన్ పరికరం పరిశుభ్రతను పెంచడమే కాకుండా నీటి వినియోగాన్ని గణనీయంగా తగ్గించడంతో పాటు స్థిరమైన పారిశుధ్య నిర్వహణసామర్థ్యం పెంచడం ఈ ప్రాజెక్ట్‌లో ప్రధాన అంశమని కమిషనర్ వివరించారు.

చంద్రకిషోర్, కుమారుల మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి

సర్పవరం జంక్షన్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): కాకినాడ అర్బన్ 2వ డివిజన్ తోట సుబ్బారావు నగర్ రోడ్డు నెంబర్-2, రామానాయపేట భూదేవి అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్న వానపల్లి చంద్రకిషోర్ (37) తన పిల్లలను చంపి తాను కూడా శుక్రవారం ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. కాకినాడ జీజీహెచ్‌లో ఇద్దరు చిన్నారులు, చంద్రకిషోర్ మృతదేహాలకు వైద్యులు శనివారం పోస్టుమార్టం నిర్వహించారు. కుటుంబసభ్యులకు మృతదేహాలను అప్పగించారు. సర్పవరం ఎస్‌హెచ్‌వో బి.పెద్దిరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాడేపల్లిగూడెంకు చేరిన మృతదేహాలు

తాడేపల్లిగూడెం రూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కాకినాడలో తన ఇద్దరు కుమారులను చంపి తాను ఆత్మహత్య చేసుకున్న వానపల్లి చంద్రకిషోర్, పిల్లలు జోషిల్, నిఖిల్ మృతదేహాలు శనివారం రాత్రికి తాడేపల్లిగూడెంలోని చంద్రకిషోర్ తండ్రి సూరిబాబు నివాసానికి చేరాయి. తాను చనిపోవడమే కాకుండా తన ఇద్దరు ముక్కుపచ్చలారని చిన్నారులను చంపాడనే వార్తతో తాడేపల్లిగూడెం పాతూరులో విషాదఛాయలు అలముకున్నాయి.


అంబులెన్స్‌లో చంద్రకిషోర్, జోషిల్, నిఖిల్ మృతదేహాలు

సత్యదేవుని సన్నిధిలో భక్తుల రద్దీ

3 వేల వ్రతాలు, రూ.40 లక్షల ఆదాయం


స్వామివారి దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు

అన్నవరం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. శుక్రవారం రాత్రి, శనివారం ఉదయం వివాహ ముహూర్తాలు ఉండడంతో అన్న వరం కొండపై, ఇతర ప్రాంతాల్లో ఒక్కటైన జం టలు, ఆయా పెండ్లిబృందాలతో రద్దీ ఏర్పడింది. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో సుబ్బారావు ఆదేశాలతో అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక దర్శనానికి గంట సమయం, ఉచిత దర్శనానికి 2గంటల సమయం భక్తులు వేచిఉన్నారు. శనివారం ఒక్కరోజు సుమారు 3 వేల వ్రతాలు జరగగా వివిధ విభాగాల ద్వారా రూ.40లక్షల ఆదాయం లభించింది. సత్యదేవునికి శనివారం ప్రాకారసేవ వేడుకగా జరిగింది.

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి పూజలు


అంతర్వేదిలో శ్రవణ్‌కుమార్‌కు చిత్రపటాన్ని అందిస్తున్న దృశ్యం

అంతర్వేది, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయానికి శనివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఎన్వీ.శ్రవణ్‌కుమార్ విచ్చేశారు. ఆయనకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. స్వామివారి అంతరాలయంలో దర్శనం నిర్వహించి వేద పండితులచే మహదాశీర్వచనం జరిపించారు. స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను ఆలయ సూపరింటెండెంట్ వి.విజయసారథి అందించేశారు.

జీజీహెచ్‌లో ముగ్గురు జీబీఎస్ బాధితులకు చికిత్స

జీజీహెచ్ (కాకినాడ), మార్చి 15 (ఆంధ్రజ్యోతి): గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) బారిన పడిన ముగ్గురు కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నట్టు సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్యకుమారి శనివారం తెలిపారు. వారిలో ఇద్దరు జీబీఎస్‌తో బాధపడుతుండగా మరో వ్యక్తిలో అనుమానాస్పద లక్షణాలు కనిపించడంతో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. జీబీఎస్ కేసులకు సంబంధించి జీజీహెచ్‌లో చికిత్స, మందులు, వ్యాక్సిన్, మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

తాడేపల్లిగూడెం రోడ్డు ప్రమాద మృతులకు

మండపేటలో అంత్యక్రియలు

మండపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేటలోని ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతిచెందారు. మృతదేహాలకు పోస్టుమార్టం మండపేటకు తీసుకురావడంతో శుక్రవారం అర్ధరాత్రి కుటుంబ సభ్యులు, బంధువులు అంత్యక్రియలను నిర్వహించారు.

గందరగోళంగా పోలవరం సభ

చింతూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పోలవరం సభ మరోమారు అసంపూర్తి, భిన్నాభిప్రాయాలతో పాటు గందరగోళం నడుమ ముగిసింది. చింతూరులో శనివారం పోలవరం నిర్వాసితుల పునరావాస స్థల నిర్ధారణ సభ జరిగింది. కొద్దిరోజుల క్రితం సామాజిక మాధ్యమాల్లో వెలువడిన పీడీఎఫ్ (నిర్వాసితుల లిస్ట్) నేపథ్యంలో నిర్వహించిన ఈ సభను ఆర్ అండ్ ఆర్‌లో ఒక భాగమైన కరువ భత్యపు సభగా నిర్వాసితులు భావించారు. ఆ పీడీఎఫ్‌లో పలువురి పేర్లు కన్పించకపోవడంతో సభలో కొద్ది నిమిషాలపాటు గందరగోళం ఏర్పడింది. సామాజిక మాధ్యమాల్లో వెలువడిన పీడీఎఫ్ అనధికారమని పోలవరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.చంద్రశేఖర్, నాగమణి స్పష్టం చేయడంతో గందరగోళం సద్దుమణిగింది. కాగా డివిజన్ కేంద్రమైన నిర్వాసిత గిరిజన కుటుంబాలకు ఎటపాక మండలంలో కాలనీలు, సాగుభూమి సమకూర్చనున్నట్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తెలిపారు. స్పందించిన గిరిజన నిర్వాసితులు తమకు ఎటపాక మండలంలో భూములు వద్దని, చింతూరు మండలంలో ముంపునకు గురికాని గ్రామాలైన లక్కవరం, తులసిపాకలలో భూమికి భూమి, కాలనీలు కేటాయించాల్సిందిగా కోరారు. గిరిజనేతర నిర్వాసితులకు పశ్చిమగోదావరి జిల్లాలోని తాడువాయి, యాదవోలు గ్రామాల్లో కాలనీలు నిర్మించే విషయంలో నిర్వాసితులు తమ నిర్ణయం ప్రకటించా ల్సిందిగా ఎస్‌డీసీలు కోరారు. గిరిజనేతరులు కూడా తమకు తాడ్వాయి, యాదవోలు గ్రామాలు వద్దని, ఆయా గ్రామాల మీదుగా గ్యాస్ పైప్ లైన్ వెళుతుండడంతో పాటు సురక్షితమైన తాగునీరు కూడా లభ్యమయ్యే పరిస్థితి లేదని నిర్వాసితులు విముఖత వ్యక్తం చేశారు. అదే దశలో తమకు తూర్పుగోదావరి జిల్లా గోకవరం సమీపంలోని కృష్ణునిపాలెంలో కాలనీలు ఏర్పాటు చేయించాల్సిందిగా కోరారు. దీంతో గిరిజన, గిరిజనేతర నిర్వాసితుల అభిప్రాయాలను అధికారులు నోట్ చేసుకున్నారు. నిర్వాసితుల నిర్ణయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కాగా పరిహారం పెంపు, 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు చేయాలన్న పలుడిమాండ్లు నిర్వాసితుల నుంచి వచ్చాయి.

సికింద్రాబాద్‌కు రాకుండా

మరో 9 రైళ్ల దారి మళ్లింపు

స్టేషన్ పునరాభివృద్ధి పనుల నిమిత్తం నిర్ణయం

హైదరాబాద్ సిటీ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధి పనుల నిమిత్తం మరో 9 రైళ్లను దారి మళ్లిస్తున్నట్టు శనివారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. వీటిలో 4 ఎక్స్‌ప్రెస్ రైళ్లను చర్లపల్లి, అమ్ముగూడ, లింగంపల్లి మీదుగా మరో 5 ఎక్స్‌ప్రెస్ రైళ్లను చర్లపల్లి, మౌలాలి బైపాస్ మీదుగా కామారెడ్డి వైపు మళ్లించాలని నిర్ణయించినట్టుసీపీఆర్‌వో శ్రీధర్ తెలిపారు. ఏప్రిల్ 22 నుంచి విశాఖపట్నం-ముంబై-విశాఖపట్నం (20809/20810), మచిలీపట్నం-షిర్డీ-మచిలీపట్నం వీక్లీ (17207/17208), ఏప్రిల్ 23 నుంచి కాకినాడ-షిర్డీ-కాకినాడ ట్రై వీక్లీ (17205/17206), మే 9 నుంచి వాస్కోడగామా-జసిదిడ్-వాస్కోడగామా వీక్లీ (17321/17322) ఎక్స్‌ప్రెస్ రైళ్లను చర్లపల్లి, అమ్ముగూడ, సనత్‌నగర్, లింగంపల్లి మీదుగా మళ్లించనున్నట్టు చెప్పారు. అలాగే ఏప్రిల్ 24 నుంచి విశాఖపట్నం-సాయినగర్ షిర్డీ- విశాఖపట్నం వీక్లీ (18503/18504), ఏప్రిల్ 25 నుంచి నర్సాపూర్-నాగర్‌సోల్-నర్సాపూర్ (12787/12788), సంబల్‌పూర్-నాందేడ్ ట్రైవీక్లీ (20809/20810), ఏప్రిల్ 26 నుంచి విశాఖపట్నం-నాందేడ్- విశాఖపట్నం ట్రైవీక్లీ (20811/20812), ఏప్రిల్ 28 నుంచి నర్సాపూర్-నాగర్‌సోల్-నర్సాపూర్ బై వీక్లీ (17231/17232) ఎక్స్‌ప్రెస్ రైళ్లను చర్లపల్లి, మౌలాలి బైపాస్ మీదుగా కామారెడ్డి వైపుమళ్లించనున్నట్టు శ్రీధర్ తెలిపారు.

రాజమహేంద్రవరం

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి

న్యాయవాదులు క్రీడల్లోనూ రాణించాలి

ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల.. న్యాయవాదులకు బ్యాడ్మింటన్ పోటీలు



రాజమండ్రి బార్ అసోసియేషన్ సభ్యులతో ముప్పాళ్ల సుబ్బారావు

రాజమహేంద్రవరం కల్చరల్ మార్చి15(ఆంధ్రజ్యోతి): న్యాయవాదులు వృత్తితో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల సుబ్బారావు పిలుపునిచ్చారు. రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్‌లో శనివారం న్యాయవాదులకు షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ కాశీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన పోటీలకు ముప్పాళ్ల ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తవ్వల వీరేంద్రనాథ్, పెకల్లూరి రమేష్, ధర్నాల వెంకటేశ్వరరావు, పిట్ట చంద్రశేఖర్, ధర్మ సత్తిబాబు, కె.ఆనంద్, డి.అమ్ములు, ఎం.పద్మ, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు గురైన గురుకులం విద్యార్థి

అనపర్తి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టెన్త్ స్టూడెంట్

అనపర్తి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీనరసాపురంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి పాముకాటుకు గురయ్యాడు. అధ్యాపకులు సమయానికి స్పందించి ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతున్నాడు. శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన యాళ్ల నెస్సీ ఎల్ఎన్ పురం గురుకులంలో చదువుతున్నాడు. పబ్లిక పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలోని చెట్ల కిందకు చేరి చదువుకుంటున్నారు. అలా చదువుకుంటున్న నెస్సీ చేతికి పురుగు కుట్టినట్టు నొప్పి రావడంతో కేకలు వేశాడు. అక్కడికి చేరుకున్న విద్యార్థులు, అధ్యాపకులు నెస్సీ కూర్చున్న చోట ఉన్న రాయిని పక్కకు జరపడంతో రాయి కింద నుంచి తాచు పాము బయటకు వచ్చింది. వెంటనే అక్కడి సిబ్బంది పామును చంపి విద్యార్థిని అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స ప్రారంభించారు. ప్రస్తుతం విద్యార్థి కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.

అవసరమైన పుస్తకాలను లైబ్రరీలో ఉంచాలి : వీసీ

దివాన్‌చెరువు, మార్చి15 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయంలో పొందుపరచాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. దీనికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. నన్నయ వర్శిటీలోని బీఆర్ అంబేడ్కర్ కేంద్ర గ్రంథాలయాన్ని ఆమె శనివారం పరిశీలించారు. సందర్శకుల పుస్తకాన్ని తనిఖీ చేసి విద్యార్థులను గ్రంథాలయానికి తీసుకువచ్చే విధంగా సిబ్బంది పనిచేయాలన్నారు. లైబ్రరీలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రశాంతంగా చదువుకునే వాతావరణం నెలకొల్పాలన్నారు. గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. భవనంలోని కింద భాగంలో కంప్యూటర్ ల్యాబ్, యోగా, డ్యాన్స్ రూమ్‌లను కూడా పరిశీలించి వాటి నిర్వహణపై ఆరా తీశారు.

అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మికి స్వచ్ఛత అవార్డు



రాజానగరం, మార్చి 15(ఆంధ్రజ్యోతి): పరిశుభ్రతపై గ్రామంలో విస్తృత స్థాయిలో ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన పెంచినందుకు మండలంలోని పల్లకడియం అంగన్‌వాడీ కార్యకర్త జి.లక్ష్మికి రాష్ట్రస్థాయిలో అవార్డు లభించింది. ఈ మేరకు తణుకులో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు చేతుల మీదుగా లక్ష్మి ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మికి ఐసీడీఎస్ పీడీ విజయకుమారి, సీడీపీవో టి.నాగమణి, సూపర్‌వైజర్ దుర్గామణి, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

వేంకటేశుడి శ్రీపుష్పయాగం

రంగంపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): రంగంపేటలో శ్రీఅలివేలు మంగా, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీపుష్పయాగం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు, నిర్వాహకులు పోతుల రామ్‌కుమార్, చావ సూర్యనారాయణ, శ్రీను మాష్టారు ఆధ్వర్యంలో పూర్ణాహుతిహోమ పూజలు జరిగాయి. అనంతరం ఉత్సవ మూర్తులకు స్థానిక వ్యాపారవేత్తలు మేడిశెట్టి రమణ, శివ, వీరబాబు, ఆనంద్, కుక్కల వెంకటరమణ దంపతులతో అర్చకులు ప్రత్యేక పూజలు, ఊయల ఉత్సవం చేయించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శక్తి యాప్.. మహిళల చేతిలో ఆయుధం

తెలుగు మహిళా నేతలు మాలే, చండీప్రియ, పార్వతి సుందరి

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): మహిళల చేతిలో ఆయుధంలా శక్తి యాప్‌ను ప్రభుత్వం తీసుకువచ్చి కొండత ధైర్యాన్నిచ్చిందని తెలుగు మహిళ రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, నగర అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ, మాజీ కార్పొరేటర్ ద్వారా పార్వతి సుందరి అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జగన్ ప్రభుత్వంలో నిర్లక్ష్యం వల్ల ఎందరో మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకుని సీఎం చంద్రబాబు శక్తియాప్‌ను తీసుకువచ్చి బరోసా ఇచ్చారని చెప్పారు. ఈ యాప్‌లో వన్‌టచ్ ఎస్‌వోఎస్ బటన్ నొక్కిన వెంటనే పోలీసులను అలర్ట్ చేసి సహాయం అందిస్తుందని షేక్ ట్రిగర్ హ్యాండ్ గెస్టర్ ఎస్‌వోఎస్ యాప్ ఓపెన్ చేయకుండానే ఎస్‌వోఎస్ అలర్ట్ పంపవచ్చని సూచించారు. తద్వారా పోలీస్ అధికారులు తక్షణమే స్పందించేందుకు దోహదం చేస్తుందన్నారు. సమావేశంలో తురకల నిర్మల, బోను ఈశ్వరీ, మీసాల నాగమణి, కానేటి కృపామణి, బర్లగిరిజ, లక్ష్మి, లీలావతి, మోతా నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే గోరంట్ల పుట్టినరోజు



ఎమ్మెల్యే గోరంట్లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

రాజమహేంద్రవరం రూరల్/సిటీ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి 80వ పుట్టిన రోజు వేడుకలు స్థానిక చేరుకూరి కల్యాణ మండపంలో టీడీపీ హెల్త్‌విభాగం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ రవిరామ్ కిరణ్ గోరంట్ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. గుర్రపు రథంపై బుచ్చయ్యచౌదరి, ఝాన్సీ దంపతులు కల్యాణ మండపానికి ఊరేగింపుగా చేరుకున్నారు. వేలాది అభిమానులు, నాయకులు, కార్యకర్తల మధ్య గోరంట్ల కేక్ కట్ చేశారు. భారీ గజమాలతోను, పూల బొకేలు, దండలు, జ్ఞాపికలతో గోరంట్ల దంపతులను సత్కరించారు. వేడుకల్లో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు పాల్గొని గోరంట్లను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలకు హాజరైన వేలాది మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. టీడీపీ నేతలు వాసిరెడ్డి రాంబాబు, మత్సేటి ప్రసాద్, మార్ని వాసుదేవరావు, గంగిన హనుమంతరావు, వాసిరెడ్డి బాబి, కురుకూరి కిషోర్, మజ్జి పద్మావతి, దండమూడి ప్రమీల, ఆర్.అంటోని పాల్గొన్నారు.

ధవళేశ్వరం: ధవళేశ్వరంలో టీడీపీ నాయకుడు పుక్కళ్ల రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గోరంట్ల పుట్టినరోజు నిర్వహించారు. నాయకులు పండూరి అప్పారావు, వర్రే రాజేష్, మాణిక్యాలరావు, ఇల్లా రాంబాబు, బత్తిన బ్రదర్స్ మహమ్మద్,పిట్టల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కడియం: రాజమహేంద్రవరంలో జరిగిన ఎమ్మెల్యే గోరంట్ల పుట్టినరోజు కార్యక్రమానికి కడియం మండలం నుంచి ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్,మార్గాని సత్యనారాయణ, అన్నందేవుల చంటి, చెల్లుబోయిన శ్రీనివాస్, వెలుగుబంటి నాని, ముద్రగడ జమీ, బొర్సు సుబ్రహ్మణ్యం, నర్సరీ సంఘం అధ్యక్షుడు రత్నం అయ్యప్ప, బోడపాటి గోపి తదితరులు వెళ్లి గోరంట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఐఎస్‌టీఎస్‌లో 'రాబిన్ హుడ్' సందడి



రాజానగరం, మార్చి 15(ఆంధ్రజ్యోతి): తూర్పుగోనగూడెంలోని ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై రూపుదిద్దుకున్న రాబిన్ హుడ్ సినిమా హీరో నితిన్, హీరోయిన్ శ్రీలీల, డైరెక్టర్ వెంకీ కుడుముల బృందం శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కళ్లెం ఉపేందర్‌రెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం హీరో నితిన్ మాట్లాడుతూ అందరికీ నచ్చేలా యువత కుటుంబ సమేతం చూసేలా కామెడీతో సినిమా చిత్రీకరించామన్నారు. హీరోయిన్ శ్రీలీల మాట్లాడుతూ ఈ నెల 28న థియేటర్‌కు కుటుంబ సమేతంగా వెళ్లి సినిమా చూసి ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా రామిన్ హుడ్ మూవీలోని పాటలకు హీరో, హీరోయిన్లు డాన్స్ చేస్తూ అందరిలో జోష్ నింపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశ్రీరావు, వైస్ ప్రిన్సిపాల్ సూరిబాబు, ఇక్బాల్, రాయుడు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

23 నుంచి సీపీఐ రాజకీయ ప్రచారజాత

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): సీపీఐ శత వార్షికోత్సవాల సందర్భంగా ఈ నెల 23 నుంచి ఏప్రిల్ 14 వరకూ సీపీఐ రాజకీయ ప్రచారజాత నిర్వహిస్తున్నట్టు సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు వెల్లడించారు. శనివారం తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ అభిమానులు, కార్యకర్తలు గ్రామాల్లో, వార్డుల్లో కరపత్రాలు పంచుతూ ప్రచారం సాగించాలన్నారు.

పర్యావరణ హితంగా మెలగాలి

- ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి
- నన్నయ వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ
- పలుచోట్ల స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు



నన్నయలో జరిగిన ప్లాస్టిక్ వ్యతిరేక ర్యాలీలో పాల్గొన్న వీసీ ప్రసన్నశ్రీ

దివాన్‌చెరువు, మార్చి15 (ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ పర్యావరణ హితంగా మెలగాలని, పర్యావరణానికి విఘాతంగా మారిన ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. శనివారం పలుచోట్ల స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నన్నయ వర్శిటీలో నిర్వహించిన ప్లాస్టిక్ వ్యతిరేక ర్యాలీలో వీసీ మాట్లాడుతూ విద్యార్థులు క్యాంపస్ పరిసరాలతో బాటు వసతిగృహాలను, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇందుకు ప్రాంగణంలోని ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో ప్రాంగణంలోని కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు. గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శ్రీకృష్ణపట్నంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కిమిడి శ్రీరామ్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతకు కొంత సమయం కేటాయించాలని, ప్లాస్టిక్ వస్తువులు వినియోగం నివారిస్తూ పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో బి.శ్రీనివాస్, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజానగరం: స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంతో పాటు బహిరంగ ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలు, పిచ్చిమొక్కలను తొలగించి, పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ జీఎఎల్ సత్యవతిదేవి, వీఆర్వోలు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. గైట్ డిగ్రీ కళాశాలలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రంగంపేట: మండలంలోని వడిశలేరులో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవింద్ ముఖ్యతిథిగా విచ్చేసి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్లాస్టిక్ రహిత సమాజం కోసం మేము సైతం అంటూ ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈవోపీఆర్డీ పి.వెంకటరత్నం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మార్చి నెలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించే క్రమంలో ప్రభుత్వం అవగాహనా కార్యక్రమాలు చేపట్టినట్టు పేర్కొన్నారు. అనంతరం స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అలాగే రంగంపేట పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో సాయిబాబు, తహశీల్దార్ కోసు అనసూయ, పంచాయతీ కార్యదర్శి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై ప్రజలకు అవగాహన సభ, ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో మానవ హారం చేపట్టారు. కార్యక్రమాల్లో కూటమి నాయకులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

గోకవరం: మండలంలోని కొత్తపల్లి, గుమ్మళ్లదొడ్డి గ్రామాల్లో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలకు ఎంపీడీవో గోవిందుతో పాటు ఉపాధి ఏపీవో అప్పలరాజు విచ్చేశారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ మండలంలో 340 ఇంకుడు గుంతల నిర్మాణ లక్ష్యానికిగాను ఇప్పటివరకు 150 గుంతల నిర్మాణాలు పూర్తయ్యాయని, ఈ నెలాఖరు నాటికి మిగిలిన నిర్మాణాలు పూర్తవుతాయని పేర్కొన్నారు. అనంతరం ఇంకుడు గుంతలు, ఎరువుల గుంతలపై గ్రామస్థులకు అధికారులు అవగాహన కల్పించారు.

బిక్కవోలు: బిక్కవోలులో జరిగిన కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఆయన పాల్గొన్నారు. ఎంపీడీవో వి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ కవర్లను వాడకుండా గ్రామాలను ప్లాస్టిక్ రహితంగా చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కె.విజయకుమారి, సర్పంచ్ సరెళ్ల సుమలత, తహశిల్దార్ సత్యకృష్ణ, పరిపాలనాధికారి రత్నకుమార్, ఈవోపీఆర్డీ జాన్‌మిల్టన్, ఆరోగ్య, అంగన్వాడీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ధవళేశ్వరం: స్థానిక పంచాయతీ ఆవరణలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర గ్రామ సభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, ప్లాస్టిక్ నిషేధం, ఇంటింటా మరుగుదొడ్ల నిర్మాణం వంటి స్వచ్ఛాంధ్ర లక్ష్యాలను వివరించారు. అనంతరం నాయకులు పంచాయతీ సిబ్బందితో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

కడియం: జేగురుపాడులో సర్పంచ్ యాదల సతీష్‌చంద్రస్టాలిన్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి ఎ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై గ్రామ సభ నిర్వహించి తీర్మానం చేశారు. అనంతరం ర్యాలీ జరిపారు. డ్వాక్రా సభ్యులు, విద్యార్థులు ఎన్ఆర్ఈజీఎస్ సభ్యులు, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు ర్యాలీ చేసి ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను తెలిపారు. విద్యార్థులతో హేండ్‌వాష్ కార్యక్రమం చేయించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాతూరి రాజేష్, ఎంపీటీసీలు నాగిరెడ్డి రామకృష్ణ, ఆకుల సుధాకర్ పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం అర్బన్: స్థానిక జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంవద్ద పరిసరాల్లోని చెత్త, ఇతర వ్యర్థాలను తొలగించి నిప్పుపెట్టి కాల్చివేశారు. కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. మరుగుదొడ్లను శుభ్రం చేశారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో వైద్య ఉద్యోగులు భాగస్వాములు కావాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. కార్యాలయ సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా నోడల్ అధికారి జే.సంధ్య, కార్యాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బుర్రకథ.. రాజమహేంద్రవరంలోని పలు రైతు బజార్లలో పర్యావరణ పరిరక్షణపై బుర్రకథ ప్రదర్శించారు. కళాకారులు బుర్రకథ రూపంలో కళాజాత ప్రదర్శనతో వినియోగదారులు, రైతులు, డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం వద్దు, గుడ్డ సంచులు ముద్దు అంటూ తమ పాటలతో చైతన్యం కల్గించే ప్రయత్నం చేశారు. రైతులు, దుకాణదారులతోపాటు క్వారీమార్కెట్, ఆర్ట్స్ కళాశాల రైతుబజారుల ఎస్టేట్ ఆఫీసర్లు ఎస్.రోజియా, ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం సిటీ: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎస్పీ నరసింహకిషోర్ ఆదేశాల మేరకు పోలీసులు పోలీసుస్టేషన్లను శుభ్రం చేసుకున్నారు. చుట్టపక్కల చెత్తను తొలగించి శుభ్రం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు ప్రతినెలా మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని అన్ని పోలీస్‌స్టేషన్లలో చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు.



డీఎంహెచ్‌వో కార్యాలయంలో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న దృశ్యం

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- రాజానగరంలో 7 పరీక్ష కేంద్రాలు..1184 మంది విద్యార్థులు
- ఎగ్జామ్ సెంటర్ల వద్ద సెక్షన్ 144
- ఎంఈవోలు రామన్నదొర, ప్రసాద్



రాజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

రాజానగరం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 17 నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మండల విద్యాశాఖాధికారులు రామన్నదొర, జ్యోతి ప్రసాద్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం వెల్లడించారు. రాజానగరం మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారని, మొత్తం 1184 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి 761 మంది, ప్రైవేటు పాఠశాలల నుంచి 423 మంది హాజరుకానున్నారు. రాజానగరం, నరేంద్రపురం, తోకాడ, కానవరం, సంపత్ నగరం, దివాన్‌చెరువు హైస్కూళ్లతో పాటు, దివాన్‌చెరువులోని సూర్య గ్లోబల్ స్కూల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, విద్యార్థులకు తాగునీరు సహా అన్ని సదుపాయాలు కల్పించామని ఎంఈవోలు పేర్కొన్నారు.

సీతానగరంలో 4 కేంద్రాలు

సీతానగరం, మార్చి 15(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షలకు మండలంలో నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఎంఈవో స్వామినాయక్ తెలిపారు. రఘుదేవపురం, వెదుళ్లపల్లి సీతానగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతోపాటు చినకొండేపూడిలోని సూర్యచంద్ర పబ్లిక్ స్కూల్‌లో పదో తరగతి పరీక్షలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి 198 మంది బాలురు, 218 మంది బాలికలు, ప్రైవేటు పాఠశాలల నుంచి 141 మంది బాలురు, 129 మంది బాలికలు పరీక్షలకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. నాలుగు కేంద్రాలలోను తాగునీటి సౌకర్యం, వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశామని, సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో హాల్ టికెట్ చూపిస్తే ఉచితంగా బస్సులో అనుమతిస్తారని తెలిపారు.

మూడు కేంద్రాల్లో పరీక్షలు

రంగంపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడిశలేరు, రంగంపేట, సింగంపల్లి జడ్పీ హైస్కూళ్లలో ఈ నెల 31 వరకు జరిగే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరావు తెలిపారు. సింగంపల్లి హైస్కూల్లో 194 మంది, రంగంపేట హైస్కూల్లో 196 మంది, వడిశలేరు హైస్కూల్లో 183 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45గంటల వరకు పరీక్షలు జరుగుతాయని చెప్పారు.పరీక్షా సమయానికి అరగంట ముందే హాల్‌టికెట్‌తో హాజరుకావాలన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని మర్రిపూడి జడ్పీ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ శనివారం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉపాధ్యాయుడు పుట్టా సోమన్నచౌదరి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థి జీవిత గమనాన్ని మార్చేది 10వ తరగతి ఫలితమేనని, విద్యార్థులంతా మంచి మార్కులతో ఉత్తీర్ణులవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు కలిసి పరీక్షా సామగ్రి అందజేసారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ పిల్లి అన్నవరం, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీనియర్ ఇంటర్ పరీక్షలకు 453 మంది హాజరు

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియెట్ పరీక్షలు

రంగంపేట, మార్చి 15(ఆంధ్రజ్యోతి): రంగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారంతో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు సిట్టింగ్ స్క్వాడ్ సభ్యుల పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిసాయని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు బి.హేమ, ఎస్.మాధురి తెలిపారు. శనివారం జరిగిన ద్వితీయ సంవత్సరం పరీక్షలు కెమిస్ట్రీ-2, కామర్స్-2 పరీక్షలకు 453 మంది విద్యార్థులు హాజరయ్యారని, 'ఎ', 'బి' సెంటర్లలో జరిగిన పరీక్షలకు 468 మందికి గాను 15 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన అందరికి చీఫ్ సూపరింటెండెంట్లు కృతజ్ఞతలు తెలిపారు.

'జనసేన ఆవిర్భావ సభలో నాగబాబువి వక్రమాటలు'

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): జనసేన ఆవిర్భావ సభలో నాగబాబు చేసిన వక్రమాటలకు జనం నవ్వుతున్నారని, అస్సలు చంద్రబాబు దయ పవన్‌కల్యాణ్ వరం కాదా అనే వాదన తెరపైకి వచ్చిందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ పవన్ గెలుపునకు ఎవరైనా కారణం అనుకుంటే అది వారి ఖర్మ అని నాగబాబు మాటలు పరోక్షంగా వర్మను ఉద్దేశించినట్లుగానే పిఠాపురం ప్రజలు భావిస్తున్నారని, సభలో పవన్ మాటలు సైతం చంద్రబాబును అవమానించినట్లుగా ఉన్నాయన్నారు.

ఎన్నికల హామీని నిలబెట్టుకుంటాం



కురేషి మసీదు ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వాసు

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీలను తాము నిలబెట్టుకుంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక జాంపేట కురేషి మసీదులో శనివారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ముస్లింలతో విందు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఔరోడ్డులోని ఎస్టీపి ప్లాంట్ సమీపంలోని కమేళా నిర్మాణం, అభివృద్ధి కోసం తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ.10 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చామని, త్వరలోనే కురేషి వారికి అందజేస్తామన్నారు. రంజాన్ రోజున ముస్లింలందరూ స్థానిక సుబ్రహ్మణ్య మైదానంలో ప్రార్ధనలు చేసుకునేందుకు అనుమతివ్వాలని మునిసిపల్ కమిషనర్‌కు లేఖ రాసినట్టు ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల కుడి మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణను శ్రీరామ్‌నగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే వాసు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

కురేషి మసీదు ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రొటేషన్ పద్ధతిలో డ్యూటీలు

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 15: ప్రభుత్వ బోధనాసుపత్రిలోని మార్చురీ అసిస్టెంట్లకు రొటేషన్ పద్ధతిలో డ్యూటీలు వేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వైద్యాధికారులను కోరారు. శనివారం ఆయన స్థానిక ప్రభుత్వ బోధనాసుపత్రిలో పలు విభాగాలను పరిశీలించారు. వైద్యసేవలు ఎలా అందుతున్నాయని వైద్యం కోసం వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్చురీలో పనిచేస్తున్న కొందరు సిబ్బంది మృతుల కుటుంబీకుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్టు ఫిర్యాదులు అందుతున్నాయని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేకాధికారికి ఫోన్ చేసి రొటేషన్ విధానంలో డ్యూటీలు వేయాలని పేర్కొన్నారు. ఓపీ సేవలు మెరుగుపరచాలని, వైద్యసేవలను మరింత త్వరగా అందించాలని ఎమ్మెల్యే వాసు అన్నారు.

ఏపీఎస్ ఎడ్‌సెట్ టెస్ట్ కమిటీ సభ్యుడిగా సుబ్బారావు

దివాన్‌చెరువు, మార్చి15 (ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యాసంవత్సరానికి నిర్వహించబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎడ్‌సెట్ టెస్ట్ కమిటీలో సభ్యుడిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విద్యాకళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కొండ్రు సుబ్బారావు నియమితులయ్యారు. ఈ విషయాన్ని శనివారం ఆయన ఆంధ్రజ్యోతికి తెలిపారు. ఇందు కోసం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నియమించిన కమిటీలో విశ్వవిద్యాలయాల ప్రతినిధుల విభాగంలో నన్నయ వర్శిటీ నుంచి తనను నియమించారన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నుంచి తాను ఉత్తర్వులు అందుకున్నానని సుబ్బారావు తెలిపారు.

చెత్త నుంచి సంపద కేంద్రం మాకొద్దు

గ్రామసభలో తమ అభిప్రాయం వ్యక్తం చేసిన కాపవరం గ్రామస్థులు



కాపవరం గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

బిక్కవోలు, మార్చి 15(ఆంధ్రజ్యోతి): బిక్కవోలు మండలం కాపవరంలో చెత్త నుంచి సంపద, విద్యుత్ తయారీ కేంద్రం మాకొద్దంటూ గ్రామస్థులు శనివారం జరిగిన ప్రత్యేక గ్రామసభలో తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సభకు హాజరైన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తాము అధికారంలో ఉన్నా, ప్రతి పక్షంలో ఉన్నా ప్రజల శ్రేయస్సు కోసమే నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే బలభద్రపురంలో గ్రాసిం పరిశ్రమను వ్యతిరేకించినా వైసీపీ ప్రభుత్వం ప్రారంభించిందని దీంతో ఆ గ్రామం పూర్తిగా కాలుష్యమై, ఆరోగ్య సమస్యలు తలెత్తి మూడొందలు మంది క్యాన్సర్‌తో బాధపడుతున్నారన్నారు. పవర్ ప్లాంట్ ఏర్పాటును గ్రామస్థులందరూ ఏకగ్రీవంగా తిరస్కరిస్తూ ఆమోదం తెలిపారని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇక్కడ చెత్త పరిశ్రమ ఏర్పాటు కాకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. సభలో మండల ప్రత్యేకాధికారి విజయకుమారి, తహశీల్దార్ సత్యకృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ బుంగా రామారావు, పురుషోత్తంరెడ్డి, ఎన్‌వీ సుబ్బారెడ్డి, కొట్టు సత్తిబాబు పాల్గొన్నారు. అంతకు ముందు గ్రామంలో నిర్మించే సీసీ డ్రెయిన్ పనులకు నల్లమిల్లి భూమి పూజ చేశారు.

ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించుకోవాలి

రాజమహేంద్రవరంరూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జీవితబీమా ఉద్యోగుల సంఘం నాయకులు పులగుర్త సాయిబాబా అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎల్ఐసీ బీమారంగంలో ఎంతో ముందుంది అన్నారు. ఎల్ఐసీలో వాటాలను విక్రయిద్దామనుకునే విషయంలో కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడంతో పాటు లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తాయన్నారు. ఎల్ఐసీ వల్ల పాలసీదారులకు రక్షణతోపాటు భద్రత, భరోసా ఉంటాయన్నారు.

అనుమానంతో వ్యక్తిపై చాకుతో దాడి

అనపర్తి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తిపై అనుమానంతో చాకుతో దాడి చేసిన ఘటన దుప్పలపూడిలో శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్ఐ శ్రీను నాయక్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వెన్నెల రాజు.. తన భార్యతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడని అనుమానంతో బండారు మల్లేశ్వరరావు దాడి చేసి గాయం చేశాడు. స్థానికులు అతడిని ఆసుపత్రికి తరలించగా వైద్యం అందిస్తున్నారు. బాధితుడి ఫిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి

తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
ఆదివారం 16 మార్చి 2025 | 5

రంజాన్ వేళలు
ఇఫ్తార్: 6:22 సహర్: 4:49
(ఆదివారం సాయంత్రం) (సోమవారం ఉదయం)



ఇక్కడా..
విదేశీ బ్రాండ్లు
కాకినాడ, రాజమహేంద్రవరంలో రెండు స్టోర్లు

- త్వరలో వాక్ ఇన్ మద్యం స్టోర్లు
- ఒక్కో దుకాణానికి రూ.కోటి ఫీజు
- ఏటా 10 శాతం లైసెన్స్ ఫీజు పెంపు
- దక్కించుకున్న ఇద్దరు వ్యాపారులు
- ఐదేళ్ల కాలపరిమితితో మంజూరు
- ఫారిన్ బ్రాండ్ల విక్రయానికి ఓకే
- గత వైసీపీలో పదికిపైగా షాపులు

(కాకినాడ- ఆంధ్రజ్యోతి)

మందుబాబులకు ఇష్టమైన బ్రాండ్లు దొరికితే తెగ తాగేస్తారు.. అదే ఫారెన్ బ్రాండ్లు అంటే మరీ మోజు.. కానీ మన దగ్గర ఫారెన్ బ్రాండ్లు దొరకడం అసాధ్యం.. ఇప్పుడు ఫారెన్ బ్రాండ్లన్నీ ఉమ్మడితూర్పుగోదావరి జిల్లాలోనే దొరకనున్నాయి. మెట్రోపాలిటిన్ సిటీల్లో అందుబాటులో ఉండే బ్రాండ్‌లు సైతం లోకల్‌గానే దొరికేస్తాయండోయ్.. అవునండి బాబూ నిజమే. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ, రాజమహేంద్రవరం నగరాల్లో రెండుచోట్ల రెండు వాక్ ఇన్ మద్యం స్టోర్లకు అనుమతిచ్చింది. వీటికి టెండర్లు పిలవగా ఇద్దరు వ్యాపారులు ఈ రెండు స్టోర్లను దక్కించుకున్నారు.. ఒక్కో స్టోర్‌కు ఏడాదికి లైసెన్స్ ఫీజు ఎంతో తెలుసా.. అక్షరాలా రూ.కోటి.. ఐదేళ్లపాటు లైసెన్స్ లభిస్తుండడంతో వీటిని ఎగరేసుకుపోయారు.. స్టోర్ దక్కించుకున్న వ్యాపారులు ఏటా లైసెన్స్ ఫీజుపై 10 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.. వీటికున్న డిమాండ్‌తో స్టోర్లను సదరు వ్యాపారులు ఎగరేసుకుపోయారు. కాకినాడ మెయిన్‌రోడ్డులో రాబోతున్న ఈ స్టోర్‌ను విజయవాడకు చెందిన ఓ వ్యాపారి.. రాజమహేంద్రవరంలోని ఏవీ అప్పారావు రోడ్డులో రాబోతున్న స్టోర్‌ను స్థానిక వ్యాపారి పోటీలో దక్కించుకున్నారు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ లైసెన్సు జారీ చేసింది. 45 రోజుల్లో ఇవి తెరుచుకోనున్నాయి. సాధారణ ప్రైవేటు మద్యం దుకాణంలో దొరికే అన్ని రకాల బ్రాండ్లతోపాటు విదేశీ సరుకు వీటిలో లభ్యం కావడం ప్రత్యేకత. వివిధ దేశాలకు చెందిన ప్రముఖ వైన్, విస్కీ బ్రాండ్లతోపాటు షాంపైన్ కూడా వీటిలో విక్రయించనున్నారు. చెప్పాలంటే ఫారెన్ బ్రాండ్లన్నీ దాదాపు వీటిలో దొరకనున్నాయి. ఏ విదేశీ బ్రాండ్ కావాలో సదరు వ్యాపారి లిక్కర్ డిపోకు ఆర్డరు ఇస్తే ఆ మందును స్టోర్‌లకు సరఫరా చేయనున్నారు. సాధారణ సూపర్ మార్కెట్ తరహాలో మద్యం ప్రియులు ఈ స్టోర్‌కు వెళ్లి సరుకులు కొనుగోలు చేసుకున్నట్టే వీటిని కొనుగోలు చేయవచ్చు. ఇదిలా ఉంటే గత వైసీపీ ప్రభుత్వంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పది వరకు వాక్ ఇన్ స్టోర్లను ఎక్సైజ్‌శాఖ నగరాలు, పట్టణాల్లో తెరిచింది. వీటిలో అప్పటి సర్కారు ఆదేశాలతో నాసిరకం మద్యం బ్రాండ్లను రెట్టింపు ధరకు విక్రయించి కొందరు ప్రభుత్వ పెద్దలు కోట్లలో సంపాదించారు. కానీ ఈ వాక్ ఇన్ స్టోర్లలో అన్ని ప్రముఖ కంపెనీలకు చెందిన విదేశీ బ్రాండ్లను విక్రయించనున్నారు. ఈ తరహా దుకాణాలకు రెండింటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.



అమరావతికి పవన్..

కలెక్టరేట్(కాకినాడ), మార్చి 15 (ఆంధ్ర జ్యోతి) : జనసేన 12వ ఆవిర్భావ సభకు విచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శనివారం కాకినాడ నుంచి ప్రత్యేక హెలీకాప్టర్‌లో బయలుదేరి అమరావతికి వెళ్లారు. ఉదయం 9.25 గంటలకు కాకినాడలో తాను బసచేసిన జీఆర్‌టీ గ్రాండ్ హోటల్ నుంచి బయటకు వచ్చి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి జిల్లా పోలీస్ గ్రౌండ్‌కు చేరుకున్నారు.అక్కడ వేచి ఉన్న కలెక్టర్ షాన్‌మోహన్, జిల్లా ఎస్పీ బిందుమాధవ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు స్వాగతం పలికారు. 9.45 గంటలకు హెలీకాప్టర్ అమరావతికి బయలుదేరింది. లక్షలాది మంది జనసేన కార్యకర్తలు, అభిమానుల రాకతో పార్టీ ఆవిర్భావ జయకేతనం సభ సూపర్ సక్సెస్ అవ్వడంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంతోషంగా ఉన్నారు.


డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు వీడ్కోలు పలుకుతున్న కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్



చెస్.. ఆడేద్దాం!

ఎప్పుడూ సమీక్షలు.. సమావేశాలు.. నిమిషం ఖాళీ ఉండదు.. క్షణం తీరిక ఉండదు.. ఎందుకంటే వీళ్లు ముగ్గురూ ప్రధాన అధికారులే.. మనకూ ఆటవిడుపు ఉండాలనుకున్నారో ఏమో శనివారం కలెక్టర్ ప్రశాంతి.. ఎస్పీ నరసింహకిశోర్.. కమిషనర్ కేతన్‌గార్గ్ ఇలా క్యారమ్స్ ఆడేశారు..వహ్వా అనిపించుకున్నారు.
- ఫొటోగ్రాఫర్, రాజమహేంద్రవరం

గాలి.. పోతోంది!



కూటమి వైపు వైసీపీ నేతల చూపు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఫ్యాన్ 'గాలి' పోతోంది.. ఎటువైపు వీలుంటే అటువైపు పోతోంది.. అధికారం ఉన్నప్పుడు విర్రవీగిపోయిన వైసీపీ గణం.. అధికారం పోవడంతో నెమ్మదిగా సర్దుకుంటోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతోపాటు కొవ్వూరు డివిజన్‌లోనూ కూటమి పార్టీలు క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన టీచర్స్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం వైసీపీ ఊసే వినిపించలేదు. దీంతో ఆ పార్టీ నేతలతోపాటు, కార్యకర్తలు రోజురోజుకు దిగజారుతున్న పార్టీ పరిస్థితి చూసి మెల్లగా జారుకుంటున్నారు. గాలివీయని పార్టీలో ఇక ఎందుకు ఉక్కబోత తప్ప అని కూటమి వైపు అడుగులు వేస్తున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థలైన పంచాయతీలు, మునిసిపాలిటీలు, జడ్పీలో ఉన్న వైసీపీ ప్రతినిధులు నెమ్మదిగా జారుకుంటున్నారు. వివిధ కారణాలతో ఆదిలోనే కొవ్వూరుకు చెందిన రాజీవ్‌కృష్ణ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మరికొందరు అదే బాటలో ఉన్నారు. వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ముందుగానే తప్పుకోవడం మంచిదనే నిర్ణయానికి వస్తున్నారు. కాకినాడ జిల్లాలోని తుని మునిసిపాలిటీయే అందుకు ఉదాహరణ. టీడీపీకి అక్కడ ఒక్క సీటు లేకపోయినా వైసీపీ కౌన్సిలర్లంతా టీడీపీలో చేరిపోయారు. దీంతో తుని మునిసిపాలిటీ టీడీపీ ఖాతాలో పడింది. అభివృద్ధి కార్యక్రమాలతోపాటు తమ రాజకీయ భవిష్యత్తు కోసం వారంతా ఇటు పయనించారని ఎవరికైనా అర్థమవుతుంది. అదే పరిస్థితి నిడదవోలులోనూ పునరావృత్తం కానున్నట్టు సమాచారం. ఇప్పటికే అక్కడ చైర్మన్ జనసేనతో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారు. పదిమంది కౌన్సిలర్లతో వెళ్లి మంత్రి దుర్గేష్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. వచ్చే కౌన్సిల్ సమావేశంలో నిడదవోలు జనసేన వశమయ్యే అవకాశాలున్నట్టు సమాచారం. ఇక కొవ్వూరులోనూ ఇలాగే ఉంది. చైర్మన్ ఇప్పటికే గౌరవం లభించడంలేదని పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. కేవలం మునిసిపల్ కార్యక్రమాలకే హాజరవుతున్నారు. కొవ్వూరులో ఇదే పరిస్థితి నెలకొన్నట్టు తాజా సమాచారం. కొవ్వూరులో ఇప్పటికే ఏడుగురు టీడీపీ కౌన్సిలర్లు ఉండగా మరో 8 మంది వెళితే కొవ్వూరు టీడీపీ వశమవుతోంది. దీంతో పలువురు 'ఫ్యాన్' కౌన్సిలర్లు టీడీపీ వైపు చూస్తున్నట్టు తెలిసింది.

- ఫ్యాన్స్.. పక్కచూపులు
- ఖాళీ అవుతున్న వైసీపీ
- ఇప్పటికే తుని టీడీపీ కైవశం
- జనసేనలో నిడదవోలు చైర్మన్
- సైలెంట్‌గా కొవ్వూరు చైర్‌పర్సన్
- మిగిలిన పురాలదీ అదే పరిస్థితి
- జడ్పీటీసీలు..సర్పంచ్‌లు క్యూ
- జూన్‌లో కార్పొరేషన్ ఎన్నికలు
- స్థానిక పట్టునకు ప్రయత్నాలు

కూటమికి కలిసొచ్చే కాలం..

వచ్చే ఏడాది వరకూ స్థానిక సంస్థల ఎన్నికలకు గడువు ఉంది. కానీ నాలుగేళ్లు పూర్తయిన తర్వాత మునిసిపల్ చైర్మన్లు, సర్పంచ్‌లు, జడ్పీ చైర్మన్లపై అవిశ్వాస తీర్మానాలు పెట్టే అవకాశం ఉండడం కూడా కూటమికి కలిసొచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే సర్పంచ్ పాలకవర్గాలకు నాలుగేళ్లు నిండాయి. మార్చి నెలతో మునిసిపల్ పాలకవర్గాలకు నాలుగేళ్లు నిండిపోతాయి. సెప్టెంబరులో జడ్పీలకు నాలుగేళ్లు నిండిపోతాయి. అధికారంలో ఉన్న పార్టీలకు స్థానికంగా బలం ఉంటుంది కాబట్టి స్థానిక ప్రజాప్రతినిధులంతా అటువైపే మొగ్గు చూపడం సహజం. దీంతో వైసీపీలో భారీగా వలసలు తథ్యం.

నాడు స్థానికంలో అప్రజాస్వామికం..

2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అప్రజాస్వామికంగా, దౌర్జన్యకరంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. అప్పట్లో ప్రతిపక్ష పార్టీలను నామినేషన్లు వేయనివ్వని పరిస్థితి. దీంతో అన్ని మునిసిపాలిటీల్లోనూ వైసీపీనే విజయం సాధించింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మొత్తం 12 మునిసిపాలిటీల్లో అప్పట్లో వైసీపీకి 319 మంది కౌన్సిలర్లు, టీడీపీకి 50, జనసేనకు 18, బీజేపీకి 8, కాంగ్రెస్ తరపున ఒక కౌన్సిలర్ ఎన్నికయ్యారు. ఇప్పటికే చాలామంది పార్టీ మారిన సంగతి తెలిసిందే. రాజమహేంద్రవరం, కాకినాడ కార్పొరేషన్లకు వైసీపీ ఎన్నికలు నిర్వహించడానికి భయపడిన సంగతి తెలిసిందే. ఎందుకంటే అప్పటికే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. మరోవైపు రెండు కార్పొరేషన్లు టీడీపీ కంచుకోటలు కావడంతో ఎన్నికల దిశగా ఆలోచించడమే మానుకుంది. ఐదేళ్లు ఎన్నికలు నిర్వహించలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు ప్రభుత్వం కార్పొరేషన్లకు జూన్‌లో ఎన్నికలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. వాటితోపాటు మొత్తం మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అనేది ఇంకా స్పష్టత కావలసి ఉంది. 2021 ఫిబ్రవరి 9 నుంచి 21వ తేదీ వరకూ పంచాయతీ ఎన్నికలు 4 దశల్లో జరిగాయి. ఆ ఎన్నికల్లో వైసీపీకి 805 సర్పంచ్ పదవులు రాగా, టీడీపీ, మిత్రపక్షాలకు 143 లభించాయి. అందులో ఇప్పటికే చాలామంది కూటమిలో చేరిన సంగతి తెలిసిందే. జడ్పీ ఎన్నికలు వాస్తవానికి 2020లో మార్చిలో జరగాలి. కరోనా వల్ల వాయిదా పడ్డాయి. 2021 ఏప్రిల్ 8వ తేదీన ఎన్నికలు నిర్వహించగా 2021 సెప్టెంబరు 19న ఫలితాలు ప్రకటించారు. వచ్చే సెప్టెంబరుకు నాలుగేళ్లు పూర్తవుతుంది. ఇప్పటికే చాలామంది జడ్పీటీసీలు కూటమిలో చేరగా కొందరు జడ్పీటీసీలు సైలెంట్ అయ్యారు. కొద్దిరోజుల్లో స్థానికంగా ఇంకా మార్పులు రానున్నాయి.

అధికారుల పనితీరుపై ఐవీఆర్ఎస్ సర్వే
జిల్లా ప్రత్యేకాధికారి ప్రవీణ్‌కుమార్

రాజమహేంద్రవరం,మార్చి15(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు అమలులో అధికారుల పనితీరు ఎలా ఉందనే దానిపై కూడా ఐవీఆర్ఎస్ సర్వే జరుగుతుందని..సరైన వ్యక్తి అనే విధానంలో అధికారుల పనితీరు సమీక్షిస్తామని జిల్లా ప్రత్యేకాధికారి, రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ కమిషనర్ ఇండస్ట్రీస్ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి,ఎస్పీ నరసింహకిశోర్, కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి అధికారులతో సమీక్షించారు. రాష్ట్రస్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలపై జిల్లా స్థాయిలోఅమలుతీరు సమీక్షిస్తామన్నారు.

కుమారదేవం ఎత్తిపోతల పథకం సమస్యలపై ఎంపీకి విన్నపం

కొవ్వూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : కొవ్వూరు మండలం కుమారదేవం ఎత్తిపోతల పథకం సమస్యలు పరిష్కరించాలని పలువురు రైతులు రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరికి విన్నవించారు. ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు గొరిజాల సురేష్ ఆధ్వర్యంలో రైతులు ఎంపీకి వినతిపత్రం అందజేశారు. ఎత్తిపోతల పథకం కాలువలు పూడికలు తీయకపోవడంతో శివారు భూములకు నీరందించలేకపోతున్నామన్నారు. దీనిపై స్పందించిన ఆమె శనివారం ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు.సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ఆమె వెంట ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణారావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర,వట్టికూటి వెంకటేశ్వరరావు,సుంకర సత్తిబాబు తదితరులు ఉన్నారు.

ఇన్‌చార్జి డీఎస్‌వోగా భాస్కర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

రాజమహేంద్రవరం రూరల్ , మార్చి 15(ఆంధ్రజ్యోతి): జిల్లా ఇన్‌చార్జి పౌర సరఫరాల అధికారిగా కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఎస్.భాస్కర్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జి డీఎస్‌వో గా వ్యవహరిస్తున్న ఏఎస్‌వో ఎం.నాగాంజనేయులు స్థానంలో భాస్కర్‌రెడ్డిని ఇన్‌చార్జిగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు విడుదల చేశారు. భాస్కర్‌రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు.

సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడొద్దు
స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ర్యాలీలో మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ ముందుకురావాలని రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరంలో శనివారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వై జంక్షన్ నుంచి పుష్కరాల రేవు వరకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ చేశారు. ర్యాలీని కలెక్టర్ పి.ప్రశాంతి ప్రారంభించారు. పుష్కరాల రేవు వద్ద ఏర్పాటు చేసిన సభ వద్ద స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. మంత్రి దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి , జిల్లా ఎస్పీ నరసింహకిశోర్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ, కమిషనర్ కేతన్ గార్గ్‌లు పోస్టర్‌పై సంతకాలు చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. జిల్లా ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ కాలుష్య కారకాలను దూరం పెట్టాలన్నారు. ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఆరోగ్య కంటే డబ్బు విలువైనది కాదన్నారు. కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నియంత్రించే క్రమంలో అవగాహన కల్పించామన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ ఉత్పత్తుల స్టాల్స్‌ను అధికారులు ,ప్రజాప్రతినిదులు సందర్శించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రశాంతి.. పోస్టర్‌పై మంత్రి దుర్గేష్ సంతకం



మంత్రి దుర్గేష్ జనవాణి

నిడదవోలు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : ప్రజాప్రతినిధిగా తానున్నది ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసమేనని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.నిడదవోలు మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక జనవాణి నిర్వహించారు. ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించి అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్నారు.


వాహన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీ ప్రైవేటుకు అప్పగించడంపై ఆందోళన చేస్తున్న వాహన యజమానులు

వాహన ఫిట్‌నెస్‌పై అయోమయం
కొవ్వూరులో డ్రైవర్ల ఆందోళన

కొవ్వూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : రవాణా శాఖలో ఏం జరుగుతుందో తెలియక వాహనదారులు గందరగోళానికి గురవుతున్నారు. కొవ్వూరు ఎంవీఐ కార్యాలయానికి శనివారం వాహనాలు ఫిట్‌నెస్ చేయించుకోవడానికి సుమారు 30 నుంచి 40 మంది వాహనదారులు వివిధ ప్రాంతాలనుంచి వచ్చారు.ఈ మేరకు గత రెండు రోజులుగా వాహన ఫిట్‌నెస్‌కు సంబంధించి ఆన్‌లైన్‌లో చలానా చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారు.కాకినాడ, సామర్లకోట, పెద్దాపురం, దేవరపల్లి, యర్నగూడెం, నల్లజర్ల, మలకపల్లి, నిడదవోలు, చాగల్లు, తాళ్ళపూడి మండలాల నుంచి శనివారం ఉదయం స్లాట్ బుక్ చేసుకున్న వాహనదారులు ఫిట్‌నెస్ చేయించుకోవడానికి కొవ్వూరు ఎంవీఐ కార్యాలయానికి వచ్చారు.అయితే ఫిట్‌నెస్ చేయడానికి ఆన్‌లైన్ ఆప్షన్ తొలగించారని.. రాజానగరంలో ఇటీవల ఏర్పాటు చేసిన ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్‌కు వెళ్లాలని కొవ్వూరు ఎంవీఐ కె.వి.శివప్రసాద్ తెలిపారు. దీంతో వాహనదారులు ఫిట్‌నెస్ చేయనప్పుడు ఆన్‌లైన్‌లో చలానా ఎందుకు కట్టించుకున్నారని నిలదీశారు.దీంతో వాహనదారులంతా రాజమహేంద్రవరం డీటీసీ కార్యాలయానికి వెళ్లగా దీనిపై మాకు ఎటువంటి సమాచారం లేదని ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌ను సంప్రదించాలని కార్యాలయ వర్గాలు తెలిపాయి.ఈ మేరకు వాహనదారులంతా కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావునుకలిసి తమ ఆవేదన తెలిపారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్,డీటీసీలకు ఫోన్ చేసి వాహనదారులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఎంవీఐ కార్యాలయాలు ఉండగా రాజానగరంలో ఏర్పాటు చేసిన ఏటీసీ సెంటర్‌లో మాత్రమే ఫిట్‌నెస్‌లు చేస్తామనడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి స్థానికంగా ఉన్న రవాణా కార్యాలయాల్లో సౌకర్యాలు కల్పించాలని కోరారు.

రాజానగరంలోనే వాహనాల ఫిట్‌నెస్ : డీటీవో

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 15 : జిల్లాలోని వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీ కోసం ఇక నుంచి రాజానగరంలోని కంట్రోల్ ఆల్ట్‌ఫిక్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత ఏజెన్సీని సంప్రదించాలని జిల్లా రవాణా అధికారి ఆర్.సురేష్ తెలిపారు. అన్ని రకాల రవాణా మోటారు వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లకు అధీకృత ఏజెన్సీని సంప్రదించాలని సూచించారు. ఇప్పటి వరకూ రాష్ట్ర, జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లును సంబంధిత అధీకృత ఏజెన్సీ నిర్వాహకులు తనిఖీలు చేసి నిర్వహించి ధ్రువపత్రాలు జారీ చేస్తారన్నారు.

డబుల్ వస్తుందని ఆశపడితే.. రూ.22.44 లక్షలు మాయం

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి):ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెట్టి ఒక ప్రభుత్వ పాఠశాల టీచర్ రూ.22.44 లక్షలు పోగొట్టుకున్నాడు.కాతేరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఎం.వెంకట శ్రీనివాస్ గతంలో తన మొబైల్‌కు ఆన్‌లైన్‌లో వచ్చిన లింక్‌పై క్లిక్ చేశాడు.అతను తొలుత రూ.100 పెట్టుబడి పెడితే రూ.200 వచ్చింది.రూ.500 పెడితే రూ.1000 వచ్చింది. నమ్మకం కుదిరి ఏకంగా రూ.22.44 లక్షలు పెట్టుబడి పెట్టాడు. ఆటుపై ఈ లింక్ క్లోజ్ అయ్యింది.. దీంతో బాధితుడు మోసపోయానని గ్రహించి శనివారం త్రీటౌన్ పోలీసులను ఆశ్రయించాడు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 15(ఆంధ్రజ్యోతి):ఒంటరితనం భరించలేక ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాజమహేంద్రవరం ఆల్‌కట్ గార్డెన్స్‌కు చెందిన డి.శ్రీనివాస్(45) భార్య ఏడాది కిందట మరణించింది.నాటి నుంచి ఒంటరిగా ఉంటున్నాడు.మృతుడికి ముగ్గురు సోదరులు ఉండగా ఆస్తి తగాదాలు ఉన్నాయి. భార్య లేకపోవడం.. కుమారుడు అత్తవారింటివద్ద ఉండడంతో ఒంటరిగా ఉంటున్న శ్రీనివాస్ శనివారం ఉదయం తన ఇంట్లోనే పెట్రోల్ పోసుకుని నిప్పుపెట్టుకున్నాడు. తీవ్రంగాగా కాలిన గాయాలతో ఉన్న శ్రీనివాస్ ను బంధువులు ప్రభుత్వాసుపత్రికి తరలించగా మరణించాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాధిత కుటుంబాలకు ఎంపీ పురంధేశ్వరి సాయం


బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే ముప్పిడి, తదితర నేతలు

తాళ్లపూడి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : తాడిపూడిలో మహాశివరాత్రి రోజు గోదావరి నదికి స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు ఐదుగురు యువకులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈమేరకు మృతుల కుటుంబాలను ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి శనివారం పరామర్శించారు. దీనిలో భాగంగా ఒక్కో కుటుంబానికి రూ 50 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిచారు. ఈమెతోపాటు ఆర్డీవో రాణీసుస్మిత, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, కంఠమణి రామకృష్ణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరిమి రాధ, రేలంగి శ్రీదేవి, బూసి బెనర్జీ, బొమ్ములు దత్తు, బీజేపీ మండలాధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ, గోకవరపు జితేంద్ర రవి, కలిశెట్టి నాయుడు, మల్లిపూడి రాజేష్, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎంపీకి వినతిపత్రం

కొవ్వూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఎంపీ పురందేశ్వరికి వినతి పత్రం అందజేశారు. శనివారం రాజమహేంద్రవరం పార్లమెంటు బీజేపీ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ జేఏసీ ఛైర్మన్ నక్కా వెంకటరత్నం ఎంపీని కలిసి వినతిపత్రం అందజేశారు. పోలిశెట్టి శివ, మర్రి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి పది పరీక్షలు : ఎంఈవోలు

దేవరపల్లి, మార్చి 15(ఆంధ్రజ్యోతి): మండలంలో సోమవారం నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయని ఎంఈవోలు ఎం. తిరుమలదాసు, కేఆర్ఎస్‌వీవీ అప్పారావు తెలిపారు. స్థానిక ఎంఈవో కార్యాలయం వద్ద శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ మండలానికి ఐదుపరీక్షా కేంద్రాలను కేటాయించామన్నారు. మొత్తం 1132 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారన్నారు. ఐదుగురు చీఫ్ సూపరింటెండెంట్లు, ఐదుగురు డిపార్ట్‌మెంటల్ అధికారులు, 59 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు చెప్పారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద బల్లలు, తాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేశామన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీచైతన్య స్కూల్, భాష్యం స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల (చిన్నాయి గూడెం), ప్రభుత్వ ఉన్నత పాఠశాల (యర్న గూడెం) కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎన్‌ఆర్‌ఐ సహకారంతో పాఠశాల ప్రహరీ నిర్మాణం


మద్దూరు జడ్పీ హైస్కూల్‌లో పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : పుట్టిన గడ్డను మరచిపోకుండా ఎన్‌ఆర్‌ఐలు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మద్దూరు జడ్పీ హైస్కూల్‌లో అదే గ్రామానికి చెందిన దాతలు స్నేహ హస్తం అసోసియేషన్ సభ్యులు పుసులూరి సుమంత్, తాగల సత్యవతి సహకారం రూ. 6.5 లక్షలతో చేపట్టనున్న 220 మీటర్ల ప్రహరీ గోడ నిర్మాణ పనులను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, గ్రామ సర్పంచ్ ఉప్పులూరి రాజేంద్ర మునిప్రసాద్ (బాబ్జి), నాయుడు వీర్రాజు, దాత పుసులూరి సుమంత్, ఎంపీపీ కాకర్ల నారాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

'మానవతా' ఆర్థిక సహాయం


సాయం అందిస్తున్న మానవతా సంస్థ సభ్యులు, తదితరులు

తాళ్లపూడి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): తాళ్లపూడిలో ఇటీవల జరిగిన రోడ్డుప్రమాదంలో బైక్ ఢీకొని రాజమహేంద్రవరంలో చికిత్సపొందుతున్న షేక్ పీర్ సాహెబ్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 36 వేల ఆర్థిక సహాయం అందించా మని మానవతా సంస్థ అధ్యక్షుడు అంకెం సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధల్లో ఉన్నవారి కన్నీటి బొట్టు తుడవడమే సంస్థ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. అప్పన హనుమంతరావు, సనపల రాజశేఖర్, షేక్ షరీఫ్, షబ్బీర్, టీఎస్‌బీ గుప్త, మిత్రులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

తాళ్లపూడి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్రక్కిలంకలో అశోక్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో హార్మోన్‌కు సంబంధించిన పరీక్షలు, ఎముకల పరీక్ష, షుగర్, బీపీ, హిమోగ్లోబిన్, నూరోపతి వంటి పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు.

స్వచ్ఛ నిడదవోలు దిశగా అడుగులు

- రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్
- పలు గ్రామాలు , ప్రభుత్వ కార్యాలయాల్లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్రా కార్యక్రమాల నిర్వహణ


సమిశ్రగూడెంలో రోడ్డును శుభ్రం చేస్తున్న మంత్రి దుర్గేష్

నిడదవోలు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యవంతమైన జీవనం కోసం స్వర్ణాంధ్ర - స్వచ్ఛదివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ అందరి లక్ష్యమని, స్వచ్ఛనిడదవోలు దిశగా అడుగులు పడుతున్నాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛదివస్‌పై అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. తర్వాత సమిశ్రగూడెంలో రోడ్లను శుభ్రపరచి పారిశుధ్య కార్మికుల్లో స్ఫూర్తి నింపారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతే సమాజ శ్రేయస్సుకు మూలాధారమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, జనసేన నాయకులు డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, రంగా రమేష్, వైస్ ఛైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు: స్వచ్ఛ కొవ్వూరు సాధనకు ప్రతిఒక్కరూ సహకరించాలని కొవ్వూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి అన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్రా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ టీ. నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయ కార్యదర్శులు, నారాయణ పాఠశాల విద్యార్థులు కలిసి మున్సిపల్ కార్యాలయం నుంచి విజయవిహార్ సెంటర్ వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు.అనంతరం మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్‌ను విడనాడాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నినాదాలు చేశారు. తర్వాత కమిషనర్ నాగేంద్ర కుమార్ స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత కొవ్వూరు పట్టణాన్ని తీర్చిదిద్దడానికి ప్రజలు, వ్యాపారులు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్ వైవీవీఎన్ కుమార్, మున్సిపల్ మేనేజర్ పి. సాయిబాబు, మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయ కార్యదర్శులు, నారాయణ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఆరికిరేవుల సొసైటీలో డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ వి. కృష్ణకాంత్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌డీఎల్‌సీవో కె. సుబ్బారావు, ఎన్. సత్యనారాయణ, పీఏసీ దుర్గాకుమారి, ఎంపీటీసీ అల్లు అమరావతి, రైతులు పాల్గొన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వీ. సతీష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్టా శ్రీనివాస్, ఎంఆర్‌సీ ఎం.బాపూజీ, తదితరులు పాల్గొన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ సహకరించాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మద్దూరులో ఎంపీడీఓ కె. సుశీల ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్పీ హైస్కూల్ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, గ్రామ సర్పంచ్ ఉప్పులూరి రాజేంద్ర మునిప్రసాద్ (బాబ్జి), నాయుడు వీర్రాజు, ఎంపీపీ కాకర్ల నారాయుడు, ఎంఈఓ కిషోర్, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. కొవ్వూరు ఆంధ్రా సుగర్ ఫ్యాక్టరీలో ప్రభుత్వ ఫ్యాక్టరీస్ డిపార్టుమెంటు, పర్యావరణ కాలుష్య నివారణ సంయుక్త ఆదేశాల మేరకు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఫ్యాక్టరీ మేనేజర్ ఈవీ కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగాయి. సేఫ్టీ ఇన్‌చార్జి కేవీవీ సత్యనారాయణమూర్తి, హెచ్‌ఆర్ మేనేజర్ సీహెచ్‌ఎస్ మహర్షి, ఎస్. సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో స్వచ్ఛభారత్ నిర్వహించినట్టు డిపో మేనేజర్ వైవీవీఎన్ కుమార్ తెలిపారు.

గోపాలపురం: సీఎం చంద్రబాబు కలలుకన్న స్వచ్ఛాంధ్రప్రదేశ్ సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో కేఆర్ఎస్ కృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక రామాలయం నుంచి కోనేరుపుంత వరకు శనివారం పారిశుధ్య పనులు నిర్వహించారు. దీనిలో భాగంగా తడి, పొడిచెత్తను విడివిడిగా సేకరించారు. అనంతరం గ్రామప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనురాధ, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి: దేవరపల్లిలో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్‌లో భాగంగా శనివారం ఆ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రవికిషోర్‌మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణకు తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

తాళ్లపూడి: వేగేశ్వరపురం పంచాయతీలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో టీబీవీ రమణ, డీఎల్‌పీవో అమ్మాజీ, ఆర్‌డ బ్ల్యూఎస్ ఏఈ సూర్యహన్, హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, కార్యదర్శి నాగాంజనేయులు, ఎంఆర్‌సీ రవిప్రకాష్, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. అన్నదేవరపేటలో సర్పంచ్ ఎలిపే సుధారాణి, గజ్జరం పంచాయతీలో సర్పంచ్ గండి రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం పలు విషయాలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండమూడి శేషగిరి, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు: స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్రా కార్యక్రమంలో మండలంలోని గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహించి పలు కార్యక్రమాలు చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద అవగాహన సమావేశం నిర్వహించి చెత్త నుంచి సంపద తయారీ చేసే విధంగా మరింత సమర్థవంతంగా పనిచేయాలని సర్పంచ్ యు. మనశ్శాంతి సిబ్బందిని కోరారు. కార్యదర్శి మొహమ్మద్ ఆలీ పాల్గొన్నారు. ఎస్. ముప్పవరంలో అవగాహన ర్యాలీ నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వీధుల్లో చెత్తను తొలగించి శుభ్రపరిచారు. సర్పంచ్ ఎం. మహాలక్ష్మి, కార్యదర్శి బాలనాగు, టీడీపీ నాయకులు శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు, సమావేశాలు జరిగాయి. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామాల్లో రోడ్డు పక్క చెత్త కుప్పలను తొలగించారు. ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఎంపీడీవో వీఎస్ రామారావు, ఈవోపీఆర్డీ కె. ఆంజనేయశర్మ, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


దేవరపల్లిలో పారిశుధ్య పనులు చేస్తున్న సొసైటీ అధికారులు



ర్యాలీలో ఎంపీడీవో వెంకటరమణ, డీఎల్‌పీవో అమ్మాజీ

పరీక్ష సామగ్రి పంపిణీ


సామగ్రి అందిస్తున్న సర్పంచ్ రాజేశ్వరి, తదితరులు

తాళ్లపూడి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మలకపల్లి శ్రీమద్దుకూరి వేణుగోపాలకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సందర్భంగా పరీక్ష సామగ్రి (అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు, జామెంటరీ బాక్సులు) పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ మద్దిపాటి రామారావు ఆర్థిక సహకారంతో వీటిని అందించామని ప్రధానోపాధ్యాయురాలు వాసవి తెలిపారు. సర్పంచ్ రాపాక రాజేశ్వరి, రాపాక శ్యామ్ కుమార్, గెడ్డం శ్యామ్‌ప్రసాద్, బొబ్బరాడ శివప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులకు రుణాలు

నల్లజర్ల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఉన్నత చదువుల నిమిత్తం యూనియన్ బ్యాంక్ ద్వారా రూ. 40 లక్షల వరకు రుణాలు అందిస్తామని ఆ బ్యాంక్ రీజినల్ హెడ్ శ్రీనివాస్ అన్నారు. దూబచర్ల ఏలైట్ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు శనివారం వీడ్కోలు సభను నిర్వహించారు. కార్యక్రమం ప్రిన్సిపాల్ కలగర శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో కరస్పాండెంట్ డీ. ప్రభాకరరావు, డైరెక్టర్లు సుదర్శనరావు, సత్యవతి, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

గోదావరి లంకల్లో మట్టి తవ్వకాలపై ఫిర్యాదు

కొవ్వూరు, మార్చి15 (ఆంధ్రజ్యోతి): చిడిపి, కుమారదేవం మధ్య గోదావరి లంకల్లో అక్రమ మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయి. శనివారం లంక భూములలో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని జిల్లా అధికారులకు ఫిర్యాదు అందింది. ఈనెల 11న చిడిపి గ్రామస్థులు లంక భూములలో అక్రమంగా మట్టి తవ్వుతున్న లారీ, జేసీబీని అడ్డుకుని అధికారులకు ఫిర్యాదుచేశారు. సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ ఎం. దుర్గాప్రసాద్ వీఆర్వో, టాస్క్‌ఫోర్సు ఏఎస్‌ఐను సంఘటనా స్థలానికి పంపించారు. దీనిపై తహశీల్దార్ ఎం. దుర్గాప్రసాద్‌ను వివరణ కోరగా క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు మైన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

కాన్షీరామ్ జయంతి

చాగల్లు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కాన్షీరామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆ పార్టీ నాయకుడు ఎలిపే వెంకట్రావు ఆధ్వర్యంలో కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బీఎస్పీ నాయకులు సీహెచ్ ఆనంద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో వినియోగదారుల హక్కుల దినోత్సవం


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రుద్ర

నిడదవోలు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ వినియోగదారుల హక్కులతో పాటు బాధ్యతలపై కూడా అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డాక్టర్ డి.రుద్ర అన్నారు. శనివారం పట్టణంలోని వెలగపూడి దుర్గాంబ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కన్స్యూమర్స్ క్లబ్, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి ఏ.శ్రీలక్ష్మీ భ్రమరాంబ మాట్లాడారు. అనంతరం వినియోగదారుల హక్కులపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.కంబయ్య, సుమలత, డాక్టర్ లావణ్య, ఇందిర, లావణ్య, సరోజని, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాలు త్వరగా పూర్తిచేసుకోవాలి

ఉండ్రాజవరం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): గృహనిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఎం. సందీప్ పేర్కొన్నారు. శనివారం పసలపూడిలో గృహనిర్మాణ లబ్ధిదారులతో జరిగిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం లబ్ధిదారులకు అదనంగా ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కొత్తగా గృహ నిర్మాణాలు నిర్మించుకునేవారు సంబంధిత అధికారులకు తమ వివరాలను తెలియజేయాలని సూచించారు. ఎంపీడీవో వీఎస్ రామారావు, ఈవోపీఆర్డీ కె. ఆంజనేయశర్మ, సర్పంచ్ కె.లక్ష్మి, హౌసింగ్ ఏఈ ఏడుకొండలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

దేవరపల్లి, మార్చి 15(ఆంధ్రజ్యోతి): నల్లజర్ల ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో శనివారం దేవరపల్లి మండలం డ్వాక్రా సంఘం మహిళలు ఐదుగురికి ఎస్సీ కార్పొరేషన్ కింద మంజూరైన సబ్సిడీతో పాటు సెర్ప్ - ఉన్నతి వడ్డీలేని రుణాలు రూ.ఐదు లక్షలను పంపిణీ చేశారు. మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అందజేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు ఆంద్రూ అనిల్, టీడీపీ నాయకుడు ఉప్పులూరి రాంబాబు, మండల సమాఖ్య అధ్యక్షురాలు గద్దే రమాదేవి, టీడీపీ మహిళా నాయకులు మెంతిమి అమరావతి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి


శాస్త్రవేత్తలను సత్కరిస్తున్న వ్యవసాయ అధికారులు

కొవ్వూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : నేల ఆరోగ్యంగా ఉంటే మనమందరం ఆరోగ్యంగా ఉంటామని డాట్ శాస్త్రవేత్తలు నరసింహారావు, శ్రీనివాసరావు అన్నారు. కొవ్వూరు లిటరరీ కల్యాణ మండపంలో కొవ్వూరు రెవిన్యూ డివిజన్ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ - 2025పై శనివారం వర్క్ షాప్ నిర్వహించారు. దీనిలో భాగంగా ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం తాతారావు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్, కేపీపీ దశల గురించి వివరించారు. ఏపీడీఎం వలీ, డీఆర్‌డీఏ సెర్ప్ పాత్ర, ఏపీఎంలు, సీసీలు, వీవోఏ, వీఓఓబీల పాత్ర, సప్త సూత్రాల గురించి తెలిపారు. డాట్ శాస్త్రవేత్తలు నరసింహరావు, శ్రీనివాసరావు మాట్లాడుతూ పంటలలో వచ్చే తెగుళ్ల, వాటికి వినియోగించే మందులు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను వివరించారు. కషాయాలు ఉపయోగిస్తే భూమి, గాలి, నీరును బాగుచేసుకోవచ్చునన్నారు. తాళ్ళపూడి ఏపీఎం మంగాయమ్మ మాట్లాడుతూ కిచెన్ గార్డెన్‌కి సంబంధించి ఇంట్లోనే సేంద్రియ ఎరువులు తయారు చేసుకుని వేసుకోవాలన్నారు. తాళ్లపూడి, చాగల్లు మండలాలకు చెందిన రైతు సాధికార సంస్థ, కమ్యూనిటీ మేనేజెడ్ నాచురల్ ఫార్మింగ్, వ్యవసాయశాఖ, డీఆర్‌డీఏ సెర్ప్ డీపీఎం తాతారావు, ఏపీడీఎం వలీ, ఏడీఏ పి. చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి చంద్రబాబు : ఎమ్మెల్యే మద్దిపాటి


నల్లజర్లలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నల్లజర్ల, మార్చి15 (ఆంధ్రజ్యోతి): డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి సీఎం చంద్రబాబు నాయడు మహిళా పక్షపాతిగా నిలిచారని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. శనివారం నల్లజర్ల టీడీపీ కార్యాలయంలో దేవరపల్లి మండలం డ్వాక్రా మహిళలకు ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన సెర్ప్ ఉన్నతి వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల చెక్కును ఎమెల్యే అందించారు. దేవరపల్లి పార్టీ అధ్యక్షుడు అంద్రు అనిల్, ఉప్పులూరి రాము, తదితరులు పాల్గొన్నారు.

నా విజన్‌లో స్వచ్ఛాంధ్ర ఒక భాగం

● పారిశుధ్యం ప్రతి ఒక్కరి బాధ్యత : సీఎం చంద్రబాబు



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

భీమవరం/తణుకు, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ప్రతి నెలా మూడో శనివా రం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఈసారి తణుకులో చేపట్టారు. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను గుర్తు చేస్తూనే, సంక్షేమ పథకాలు, సంపద సృష్టి, అభివృద్ధిపై చంద్రబాబు తన విజన్‌ను ప్రజల ముందు ఆవిష్కరించారు. పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ ఒక భాగమని స్పష్టం చేశారు. ఉండవల్లి నుంచి చంద్రబాబు హెలికాప్టర్‌లో బయలుదేరి ఉద యం తొమ్మిది గంటలకు తణుకు చేరుకున్నారు. ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. తర్వాత ఎన్టీఆర్ పార్క్‌లో పారిశుధ్య కార్మికులతో భేటీ అయ్యారు. వారితో కలిసి చీపురు పట్టి చెత్తను ఊడ్చి ఎత్తిపోశారు. ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికుడిని ఆప్యాయంగా పలకరించారు. వారితో గ్రూపు ఫొటోలు దిగారు. ఎన్టీఆర్ పార్క్‌కు రెండు నెలల్లో పూర్వ వైభవం తీసుకురావాలని మునిసి పల్ శాఖ మంత్రి నారాయణకు సూచించారు. కూరగాయల మార్కెట్‌ను సందర్శించా రు. అక్కడ వ్యర్థాలతో కంపోస్ట్ తయారు చేసేందుకు రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఐక్యనగర్ పార్క్‌ను పరిశీలించారు. దాతలు, ప్రభుత్వ సహకారంతో రూ.60 లక్షలు వెచ్చించి పార్క్‌ను అభివృద్ధి చేస్తామని చంద్రబాబు తెలిపారు.

ప్రజావేదిక పూర్తి భిన్నం

జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో సీఎంకు ఇరువైపులా పారిశుధ్య కార్మికులు ఆశీనులయ్యారు. కుర్చీలు లేవు. గోడ మాదిరిగా వేదికను ఏర్పాటుచేశారు. దానిపైనే చంద్రబాబు సహా మంత్రులు, ప్రజాప్రతినిధులు కూర్చున్నారు.

తప్పులు చేసి ఎదురుదాడి

వైసీపీ హయాంలో నేతలు తణుకులో టీడీఆర్ బాండ్‌లను అక్రమంగా ఇచ్చేసి వాటిని కప్పి పుచ్చుకోవడానికి ఎదురు దాడి చేస్తున్నా రు. తప్పు చేసిన వారిని విడిచిపెట్టే ప్రసక్తిలేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికు మార్, నారాయణ, నిమ్మల రామానాయుడు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్, పితాని సత్యనారాయణ, బొమ్మి డి నాయకర్, పార్టీ జిల్లా అధ్య క్షుడు మంతెన రామరాజు, అంగర రామ్మోహన్, తోట సీతారామలక్ష్మి పాల్గొన్నారు.

కార్యకర్తలకు కర్తవ్యబోధ

తణుకు నియోజకవర్గ టీడీపీ ముఖ్య కార్యకర్తలతో జరిగిన సమావే శంలో కర్తవ్యబోధ చేశారు. సీఎం పర్యటనలో తొలిసారి కార్యకర్తలతో ఇలా సమావేశం కావడం.. అందునా రెండు గంటలు గడపడం విశేషం. ఎన్నికల ముందు పార్టీ కార్యక్రమాలను అమలు చేయడంలో మంచి మార్కులను పొందిన కార్యకర్తలను పేరు పేరునా పిలిచి అభినందించారు. కార్యక ర్తల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. బూత్‌ల వారీగా గ్రేడ్‌లు ఇచ్చారు. తణుకు నియోజక వర్గంలో డి గ్రేడ్‌లో 14 బూత్‌లు, బిలో 124, ఏలో 24 ఉన్నా యని వెల్లడించారు. 2029 ఎన్నికల లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. కష్టపడే వారికి పార్టీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. ఎప్పుడూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ముందుకు వెళ్లలేదు. కాని ఈసారి పార్టీ పోటీ చేసిన చోటల్లా గెలు పొందింది. ఇది పార్టీలో ఉన్న పట్టుదల, క్రమశిక్షణకు సంకేతం. పార్టీ యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రతిష్ఠాత్మ కంగానే ఉండాలి. తెలుగుదేశంకు మొదటి నుంచి పటిష్టమైన యంత్రాంగం ఉంది. ఎన్ని ఒడిదుడుకులు, ఇబ్బందులు వచ్చినా పార్టీ మాత్రం ఏనాడూ అధైర్యపడలేదు. కార్యకర్తలు, నేతలు ఎప్పుడూ మా వెంటే ఉన్నారు. ప్రజలు, కార్యకర్తలు నన్ను ఆదరించారు. ఎవరికీ దక్కని గౌరవం పార్టీకి, నాకు దక్కింది. ఇది నా పూర్వ జన్మ పుణ్యమంటూ హర్షాతిరేకం వ్యక్తం చేశారు.

సాంఘిక బహిష్కరణ అవాస్తవం : ఆర్డీవో


ఆర్డీవోకు సమస్యను వివరిస్తున్న దృశ్యం

కొవ్వూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిడిపిలో రజకులను బీసీ సామాజిక వర్గం వారు సామా జిక బహిష్కరణ చేయాలని చూస్తున్నారని వస్తున్న వార్తలన్నీ అవాస్తవమని కొవ్వూరు ఆర్డీవో డా. రాణి సుస్మిత తెలిపారు. శనివారం డీఎస్పీ జి. దేవకుమార్‌తో కలిసి వివాదాస్పద చెల్లమ్మ చెరువును ఆర్డీవో సందర్శించారు. దీనిలో భాగంగా గ్రామ పంచాయ తీ కార్యాలయంలో రెండువర్గాల ప్రజల నుంచి వివాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సామాజిక బహిష్కరణకు సంబంధించి వాస్తవ పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించడానికి ఇరువర్గాలతో చర్యలు జరుపుతున్నామన్నారు. తర్వాత డీఎస్పీ జి. దేవకుమార్ మాట్లాడుతూ గ్రామంలో కుల బహిష్కరణపై పోలీసు శాఖ విచారణ చేపట్టగా అవాస్తవమని తేలిందన్నారు. కొంతమంది బయటివ్యక్తులు రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎంఎస్ శోభారాణి, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి బి. శశాంక, తహశీల్దార్ ఎం. దుర్గాప్రసాద్, రూరల్ సీఐ కె. విజయబాబు, ఎస్ఐ కె. శ్రీహరిరావు, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, సర్పంచ్ పాలడుగుల లక్ష్మణరావు, నాయకులు మంకెన వీరన్న, పార్థసారధి, పామెర్ల నగేష్, రజకులు, బీసీ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా బాబా ఆలయ వార్షికోత్సవం


సాయిబాబాను ఊరేగిస్తున్న భక్తులు

నల్లజర్ల, మార్చి15 (ఆంధ్రజ్యోతి) : అనంతపల్లి షిరిడీ సాయిబాబా మందిరం 27వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు.ఈ ఉత్సవాలు శనివారం నుంచి సోమవారం వరకు జరగుతాయని ఆలయ కమిటీ తెలిపింది. వేదపండితులు సూరవరపు అచ్చుతరామయ్య ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహిస్తున్నట్టు ఆయన కమిటీ చెప్పారు.